# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 16-02-2024 | సంపుటి: 16 సంచిక: 331 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!




**లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14: నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై

మిగతా 2లో..

## ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

**జమ్మూ కాశ్మీర్‌లోనూ చేజారిన మిత్రపక్షం!!**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి.

మిగతా 2లో..






# ఎలక్ట్రోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

**రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు కాసేపటి క్రితం సంచలన తీర్పునిచ్చింది. సదరు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదని, 2019 నుంచి వచ్చిన ఆ విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఎలక్షన్ బాండ్లమీద దేశవ్యాప్తంగా మారోసారి చర్చ జరుగుతుతోంది. ఇంతకీ ఈ బాండ్లు ఏమిటి? వీటి నేపథ్యమేమిటో ఓసారి అవలోకిద్దాం.**



## విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకోతో సమానం

- విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందే
- దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదు
- ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్
- సుప్రీం తీర్పుపై కాంగ్రెస్ హర్షం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14: ఎన్నికల సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చింది. 2017 ఆర్థిక బిల్లు ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు. 2018లో ఇవి అమల్లోకి వచ్చాయి. నల్లధనం, అవినీతిని అరికట్టేందుకు.. రాజకీయ పార్టీలకు విరాళాల విషయంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు వీటిని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది.బ్యాంక్ ద్వారా జారీ అయ్యే ఈ వడ్డీరహిత ఎన్నికల బాండ్లను డోనర్(దాత) కొనుగోలు చేస్తారు. చెక్కు లేదా డిజిటల్ పేమెంట్ ద్వారా ఇది జరుగుతుంది. విరాళాలిచ్చేవారి రక్షణ కోసమే ఇది. ఈ గోప్యత పాటించకుంటే.. ప్రధానంగా డోనర్లు వాణిజ్యవేత్తలైన పక్షంలో రాజకీయ వివాదాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆ బాండ్లను తనకు నచ్చిన

మిగతా 2లో..

# త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

## యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

- విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు తీసుకొస్తాం
- పదేళ్ల నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత



హైదరాబాద్,ఫిబ్రవరి 14: త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు

మిగతా స్టేట్ రౌండప్ లో

## తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

- తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 14: హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలుల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి

మిగతా స్టేట్ రౌండప్ లో

## వెనక్కి తగ్గని రైతులు..

### సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14: పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది. చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు.

మిగతా 2లో..



## భారీగా డీఎస్పీల బదిలీలు

హైదరాబాద్,ఫిబ్రవరి 14: తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బుధవారం నాడు బదిలీ చేయగా.. తాజాగా మరో 26 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు గురవారం నాడు హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## డ్రైవింగ్ చేస్తుండగా గుండెపోటు

**ప్రయాణికులను కాపాడి కన్నుమూసిన బస్ డ్రైవర్ ఖమ్మం జిల్లాలో విషాద ఘటన**

ఖమ్మం,ఫిబ్రవరి 14: ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది.

మిగతా 2లో..

# మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వేస్టేషన్

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

### కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన



సిద్దిపేట,ఫిబ్రవరి 14: కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ నిర్మించాలని ప్రధాని మోడీ (%ూవీ వీశీఎఱ%) ఆదేశించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితెలిపారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. రైల్వే స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. "కొమురవెల్లి కొండ ప్రాంతం కాబట్టి చుట్టు ప్రక్కల ఏటవాలుగా ఉండటం వల్ల స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా లేదని గతంలో నివేదిక ఇచ్చారు. ప్రధానమంత్రిని చాలాసార్లు కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామి విశిష్టత వివరించాను. వెంటనే మోడీ.. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కి రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మోడీ కృషితో ఈరోజు రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నాం." అని కిషన్‌రెడ్డి తెలిపారు.

మిగతా 2లో..

## ఇది ప్రజాప్రభుత్వం..

- ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి
- అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఫిబ్రవరి 14: తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు.

మిగతా 2లో..

## భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

- తెలంగాణ చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నయ్..?
- ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారు
- మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి 14: తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు.



శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

మిగతా 2లో..

## మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష

**టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల**

హైదరాబాద్,ఫిబ్రవరి 14: టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది.

మిగతా 2లో..

## మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

- అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క వెల్లడి
- వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ

### మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం

మేడారం,ఫిబ్రవరి 14: మేడారం లో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

మిగతా స్టేట్ రౌండప్ లో



# సంపాదకీయం

## ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?

ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మ్లలె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బుసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

# వెనక్కి తగ్గని రైతులు..

మొదటిపేజీ తరువాయి..

దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# ఇది ప్రజాప్రభుత్వం..

మొదటిపేజీ తరువాయి..

గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.



# ఎలక్టోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

మొదటిపేజీ తరువాయి..



పార్టీకి డోనర్ విరాళంగా అందజేస్తారు. ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీలు ఆ బాండ్లను 15 రోజుల్లోగా నగదుగా మార్చుకుని తీరాలి. రాజకీయ పార్టీలకు గతంలో దొడ్డిదోవ పద్ధతుల్లో విరాళాలు అందేవి. ఇది అవినీతి, నల్లధనానికి దారి తీస్తుందనే వాదన మొదలైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బాండ్లు వచ్చాయి. అయితే ఈ పథకంలో కొన్ని నిబంధనలను గమనిస్తే.. పారదర్శకత నీటిమూటలాగే కనిపిస్తుంది. నగదు మూలాల గురించి డోనర్(వ్యక్తి/సంస్థ) వెల్లడించాల్సిన అవసరం లేదనేది ఓ నిబంధన. రాజకీయ పార్టీలు కూడా ఆ విరాళాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా కొనుగోలు చేసిన బాండ్లను డోనర్లు ఏ రాజకీయ పార్టీకి అందజేశారన్నవిషయం వారు వెల్లడిస్తే తప్ప బయట ప్రపంచానికి తెలియదు. తమ లాభనష్టాల నివేదికలో కంపెనీలు ఈ ఎన్నికల బాండ్లను చూపించనక్కర్లేదు. పైగా కార్పొరేట్ విరాళాలు 7.5% మించరాదన్న సూత్రం ఈ బాండ్ల విషయంలో వర్తించదు. అలాగే కంపెనీలు ఏవైనా 3 ఏళ్లుగా మనుగడలో ఉంటే.. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసేందుకు అర్హత ఉన్నట్టే. డొల్ల కంపెనీలకు ఊతమిచ్చేందుకు ఇది పరోక్షంగా దోహదపడుతుందనేది సుస్పష్టం. నల్లధన ప్రవాహానికి ఇదో రాచమార్గంగా మారిందనేది అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వాదన. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఏడీఆర్ 2017లో పిటిషన్ వేసింది. 2019, 2021లలో బాండ్ల జారీపై స్టే కోరినా .. సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్బీఐ మాత్రమే బాండ్లను జారీ చేస్తుంది కాబట్టి.. కొనుగోలుదారుల వివరాలను తెలుసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీలు ఈ సమాచారాన్ని తమకు అనువుగా వినియోగించుకునే ప్రమాదమూ ఉంది. లెక్కలకు మించి ఆదాయం ఉన్న సంస్థలు/వ్యక్తులు బాండ్లను విరాళంగా అందజేసి.. అధికార పార్టీలను ప్రసన్నం చేసుకునే సౌలభ్యం ఈ పథకంలో ఉండటం గమనార్హం. బాండ్ల ద్వారా విరాళాలు అందుకోవడంలో అధికార పార్టీలదే అగ్రస్థానమనేది సుస్పష్టం. ఏడీఆర్ తన పిటిషన్లో ఎన్నో విషయాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన ఆడిట్ నివేదికలు, ఆదాయపన్ను నివేదికలను పరిశీలిస్తే ఎన్నికల బాండ్లతో అధిక లబ్ధి చేకూరింది బీజేపీకేనని తెలుస్తోంది. ఏడీఆర్ నివేదిక మేరకు 2019-20లో బీజేపీ అత్యధిక మొత్తంలో(రూ.1651.022 కోట్లు) ఖర్చు చేసింది. కాంగ్రెస్(రూ.998.158 కోట్లు), టీఎంసీ(రూ.107.277కోట్లు) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఆ ఏడాది రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్న బాండ్ల విలువ రూ.3429.56 కోట్లు. ఆ మొత్తంలో నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలు(బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ, ఎన్సీపీ) 87.29% మేర దక్కించుకున్నాయి. అనేక దేశాలు ఎన్నికల్లో బ్లాక్ మనీ ప్రభావాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని కేంద్రం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. భారత్ లో నల్లధనానికి అరికట్టడానికి డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేస్తున్నామని తెలిపింది. 2.38 లక్షల డొల్ల కంపెనీలపై యాక్షన్ తీసుకున్నామని పేర్కొంది. వైట్ మనీ రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందేలా చేయడానికి ఎన్నికల బాండ్ల పథకం ఉద్దేశమని చెప్పింది. అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. కారణమేంటని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి.. అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయాలని సూచించారు. అప్పుడు అసలు విరాళాలే రావని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానమిచ్చారు. ఈ పిటిషన్లపై కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సమాచారం తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు లేదని ఈ అఫిడవిట్ లో పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఈసీ తీరుపై విమర్శించింది. ఈ విమర్శలకు రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల బాండ్లను మోదీ సర్కారు కమీషన్లకు మాధ్యమంగా మార్చేసిందని ఆయన అన్నారు. ఇది ఈ రోజు కోర్టులో రుజువైందన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పందిస్తూ.. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఎన్నికల బాండ్ల పథకం.. రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాకుండ, పార్లమెంట్ ఆమోదించిన రెండు చట్టాలను కూడా ఉల్లంఘించిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. నోట్ల కంటే ఓట్లకే ఎక్కువ శక్తి ఉంటుంది అనే వాస్తవాన్ని ఈ తీర్పు బలపర్చిందన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు. చందాలిచ్చే దాతలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తు.. మోదీ ప్రభుత్వం అన్నదాతలకు పదే పదే అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది నిజమైతే.. రాజకీయ పార్టీలతో సమావేశమయ్యే విషయంలో ఈసీ ఎందుకింత మొండితనంగా వ్యవహరిస్తుందని ఆయన ప్రశ్నించారు. వీవీప్యాట్ల సమస్యలపై రాజకీయ పార్టీలతో ఈసీ ఎందుకు సమావేశం కావడం లేదు అన్నారు. ఈ అంశాన్ని కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని విశ్వాసిస్తునట్లు తెలిపారు.

# భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

మొదటిపేజీ తరువాయి..

అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.

# మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వేస్టేషన్

మొదటిపేజీ తరువాయి..



"గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం అనేక లైన్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్, రూ.450 కోట్లతో కాచిగూడ రైల్వే స్టేషన్, కొత్తగా చర్లపల్లి రైల్వే టర్మినల్ నిర్మాణం చేసుకుంటున్నాం. గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.251 కోట్లు%ూ% నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6వేల కోట్లకు పెంచారు. గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రైల్వే కోసం ఖర్చు పెట్టారు." అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. "మొట్టమొదటిసారిగా మెదక్ రైల్వే స్టేషన్‌ను నేనే ప్రారంభించాను. సిద్దిపేట రైల్వేలైన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రైల్వే లైన్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రూ.26 వేల కోట్లతో నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్‌ని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ల్యాండ్ కోసం రూపాయి ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తే తొందరలోనే రీజినల్ రింగ్ రోడ్ పూర్తవుతుంది. రింగ్ రోడ్ పూర్తయిన తర్వాత 8, 9 జిల్లాలను కలిపే రింగ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేస్తాం." అని వెల్లడించారు. "సిద్దిపేట-మనోహరబాద్ రైల్వే లైన్ ద్వారా రైతుల ఉత్పత్తులను సరఫరా చేస్తాం. కొమురవెల్లి రైల్వే స్టేషన్ నుంచి దేవాలయం వరకు పక్కా రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం. టికెట్ బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ హాల్ నిర్మిస్తాం. ఫ్రీ వైఫై కూడా అందిస్తాం. మల్లిఖార్జున స్వామి పాదాల చెంత అత్యంత ఆధునికంగా రైల్వే స్టేషన్ నిర్మించుకుంటున్నాం." అని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పూజలు చేశారు.

# మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష

మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు.

# డ్రైవింగ్ చేస్తుండగా గుండెపోటు

మొదటిపేజీ తరువాయి..

గుండెపోటుతో ఆర్టీసీ బస్ డ్రైవర్ కన్నుమూశాడు. వివరాల్లోకి వెళ్తే.. సత్తుపల్లి నుంచి ఖమ్మం బయల్దేరిన బస్సులో డ్రైవర్ శ్రీనివాస్‌కు ఛాతిలో నొప్పి వచ్చింది. అయితే ఆయన ఆలస్యం చేయకుండా సమయస్ఫూర్తితో ప్రయాణికులతో ఉన్న బస్సును వెంటనే పక్కకు ఆపాడు. ఆ పై దగ్గరలోని దవాఖానకు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు. గుండెపోటుతో ఆయన కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును పక్కకు ఆపడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

# అబ్దుల్లాతో చర్చలు జరుపుతున్నాం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: ఎన్సీ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. అబ్దుల్లాతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షానికి వారి స్వంత పరిమితులు ఉంటాయని పేర్కొన్నారు. ఇండియా కూటమిలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కూడా ఒక భాగమని గుర్తుచేశారు. కలిసి చర్చించుకుని ముందుకు సాగుతామని జైరాం రమేష్ స్పష్టం చేశారు. మోదీ సర్కార్‌ను ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమిని ఏర్పాటు చేశాయి. కానీ సార్వత్రిక ఎన్నికల ముందు మాత్రం ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా ముందుకు సాగుతున్నారు. ఓట్లు చీలకూడదన్న భావనతో కూటమి ఏర్పాటు చేశారు గానీ.. ఆ దిశగా మాత్రం కూటమి శైలి ఉండడం లేదు. మరీ ఎన్నికల సమయానికైనా సర్దుకుంటుందా? లేదంటే ఇలానే ముందుకు సాగుతుందో వేచి చూడాలి. కాగా సార్వత్రిక ఎన్నికల ముందు ఇండియా కూటమికి దెబ్బ మీద దెబ్బలు తగలుతున్నాయి. ఇప్పటికే కూటమిలోని పార్టీలు ఎవరి దారి వారిదే అన్నట్టుగా సొంత నిర్ణయాలతో ముందుకు పోతున్నాయి. ఇక బీహార్‌లో అయితే ఇండియా కూటమి నుంచి జేడీయూ అధినేత నితీష్‌కుమార్ బయటకు వెళ్లిపోయి ఎన్డీఏతో జత కట్టారు. మరికొన్ని పార్టీలు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ, ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతామని ప్రకటించేశాయి. ఇప్పుడు ఈ కోవలోకి మరో పార్టీ వచ్చి చేరింది. ఇండియా కూటమిలో కీలక మద్దతుదారుగా ఉన్న జమ్మూ కాశ్మీర్ నేత ఫరూఖ్ అబ్దుల్లాకి చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కూడా ఒంటరి పోరుకు సిద్ధమైంది. వచ్చే ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా.. మంచి విజయాన్ని సాధిస్తామని ఫరూఖ్ అబ్దుల్లా స్పష్టం చేశారు. ఇకపోతే గత నెలలో ఫరూఖ్ అబ్దుల్లా సీట్ల షేరింగ్‌పై ఏకాభిప్రాయం కుదరకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మనం దేశాన్ని రక్షించాలంటే.. విభేదాలను ప్రక్కన పెట్టి దేశం గురించి ఆలోచించాలన్నారు. కానీ ఇంతలోనే ఆయన షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని %వీతీ% అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుఋ%) అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. అయితే %వీతీ% అబ్దుల్లా సమన్లను దాటవేశారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia.
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**ఇ-టెండర్ కోరుతూ ప్రకటన** (http://ireps.gov.in ద్వారా) PUB/0149

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.:-1, **ఎన్ఐటి నం..:- C/E.29/TRD/SC/32/2023-2024**, పని పేరు:- టెండర్ నం. C/E.29/TRD/ SC/32/ 2023-2024 Dt:13.02.2024 **1) RDM:** RDM ఫ్రైట్ డిపోలో సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాల ప్రతిపాదిత పెంపుదలకు సంబంధించి ఇప్పటికే ఉన్న OHE ఏర్పాట్లకు సవరించడానికి ఏర్పాటు." **2) SNF:** SNF ఫ్రైట్ డిపోలో సరుకు రవాణా నిర్వహణ సౌకర్యాల ప్రతిపాదిత పెంపుదలకు సంబంధించి ఇప్పటికే ఉన్న OHE ఏర్పాట్లను సవరించడానికి ఏర్పాటు." **వివరాలు:- అంచనా వ్యయం:- రూ. 51,13,391.58, పూర్తి కాలం:- 90 రోజులు, ముగింపు తేదీ :- 11.03.2024 15:00 గంటలకు**

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **http://ireps.gov.in** వెబ్‌సైట్‌కి లాగిన్ చేయండి.

2 ) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు ఏవీ పరిగణించబడవు.

3) టెండర్ ఫారమ్ & EMD ధరను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని భావి టెండర్‌దారులందరూ అభ్యర్థించబడ్డారు.

4) కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌లతో పాటు సమర్పించాలి.

5) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరర్ చూడాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/సికింద్రాబాద్**

**ఇ-టెండర్ కోరుతూ ప్రకటన** (http://ireps.gov.in ద్వారా) PUB/0150

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.:-1, **ఎన్ఐటి నం..:- C/E.29/TRD/SC/33/2023-2024**, పని పేరు:- టెండర్ నం. C/E.29/TRD/ SC/33/ 2023-2024 Dt:13.02.2024 "SC డివిజన్‌లోని SC-KZJ విభాగాలలో 33KV ఓవర్ హెడ్ పవర్ లైన్ క్రాసింగ్‌లను అండర్ గ్రౌండ్ కేబుల్ క్రాసింగ్‌లుగా మార్చడం." **వివరాలు:- అంచనా వ్యయం:- రూ. 68,96,172.00, పూర్తి కాలం:- 90 రోజులు, ముగింపు తేదీ :- 11.03.2024 15:00 గంటలకు**

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **http://ireps.gov.in** వెబ్‌సైట్‌కి లాగిన్ చేయండి

2 ) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు ఏవీ పరిగణించబడవు.

3) టెండర్ ఫారమ్ & EMD ధరను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని భావి టెండర్‌దారులందరూ అభ్యర్థించబడ్డారు.

4) కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌లతో పాటు సమర్పించాలి.

5) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభ మయ్యే తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరర్ చూడాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/సికింద్రాబాద్**

### వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

మొదటిపేజీ తరువాయి..

ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. %ఙఖఎ%పై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది.

**ఇ-టెండర్ కోరుతూ ప్రకటన** (http://ireps.gov.in ద్వారా) PUB/0151

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.:-1, **ఎన్ఐటి నం..:- C/E.29/TRD/SC/35/2023-2024**, పని పేరు:- టెండర్ నం. C/E.29/TRD/ SC/35/ 2023-2024 Dt:13.02.2024 "డబుల్ స్టాక్ డ్వార్ఫ్ కంటైనర్ (DSDC)తో సహా అధిక MMD రవాణా ఉత్పత్తుల నిర్వహణ కోసం ఉల్లంఘనల తొలగింపు-SC డివిజన్‌లోని 2 ప్రదేశాలలో ROBల క్రింద ఇన్సులేటింగ్ షీట్ ఏర్పాటు (OOT పని)" **వివరాలు:- అంచనా వ్యయం:- రూ. 1,81,25,437.18, పూర్తి కాలం:- 90 రోజులు, ముగింపు తేదీ :- 11.03.2024 15:00 గంటలకు.**

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి **http://ireps.gov.in** వెబ్‌సైట్‌కి లాగిన్ చేయండి

2 ) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు ఏవీ పరిగణించబడవు.

3) టెండర్ ఫారమ్ & EMD ధరను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని భావి టెండర్‌దారులందరూ అభ్యర్థించబడ్డారు.

4) కాబోయే టెండర్లందరూ GSTIN గుర్తింపు సంఖ్యలను పొందాలని మరియు వారి ఆఫర్‌లతో పాటు సమర్పించాలి.

5) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభ మయ్యే తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరర్ చూడాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి/సికింద్రాబాద్**
A0181

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా https://www.scr.indianrailways.gov.in దర్శించండి**

**తెలంగాణ ప్రభుత్వం**
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, P.H, సంగారెడ్డి డివిజన్**
**ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వాన ప్రకటన**

**16/EE PH/SRD/Balasadanam/SRD & NKD/DB/T1/2023-24, Date: 14-02-2024**

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పిహెచ్ డివిజన్, సంగారెడ్డి వారి పరిధిలో 2023-24 సంవత్సరానికిగాను మిషన్ వాత్సల్య కింద సంగారెడ్డి & నారాయణఖేడ్‌లో చిల్డ్రన్స్ హోమ్ కొత్త భవనాల నిర్మాణం కోసం DPRల తయారీ కోసం అనుభవజ్ఞులైన కన్సల్టెంట్ల నుండి సీల్డ్ కవర్‌లలో ఆసక్తి వ్యక్తీకరణను కోరుతున్నారు. పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, సంగారెడ్డి పేరున రూ: 5000/- డిమాండ్ డ్రాఫ్ట్‌ను సమర్పించడం ద్వారా వారు RFP డాక్యుమెంట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. RFP జారీకి చివరి తేదీ: **15-02-2024 3.00 PM** వరకు. RFP సమర్పణకు చివరి తేదీ: **16-02-2024 మధ్యాహ్నం మ॥ 3.00 గం॥** వరకు. **షరతులు:** 1. ఏ రాష్ట్రంలోనైనా, ఏదైనా డిపార్ట్‌మెంట్‌లో కన్సల్టెంట్ ఎంప్యానల్ అయి ఉండాలి. 2. పనుల సారూప్యత కలిగిన అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు మాత్రమే పరిగణించబడతారు. 3. పైన పేర్కొన్న షరతులను నెరవేర్చే/అంగీకరిస్తున్న సంస్థ మాత్రమే దరఖాస్తు చేయాలి. 4. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంగారెడ్డి డివిజన్ RFPని ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి అన్ని అధికారాలను కలిగి ఉంటుంది. ఇతర వివరాల కోసం EE (PH) డివిజన్, సంగారెడ్డిని సంప్రదించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, P.H, డివిజన్ సంగారెడ్డి

**DIPR R.O. No. : 2711-DP/CL/ADVT/1/2023-24, Date: 15-02-2024**

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# ఆర్థిక సాయం



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

గుజ్జ సుధాకర్ మధునక్క దంపతులు గత 35 సంవత్సరాలుగా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే4 గడ్డలో నివాసం ఉంటున్నారు. గుజ్జ సుధాకర్ కు గత ఆరు సంవత్సరల నుండి ఆరోగ్యం బాగాలేక మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల పక్షవాతం వచ్చి కదలని స్థితిలో ఉన్నాడు.వీరు నివాసం ఉంటున్న ఇల్లు ఐదు సంవత్సరాల క్రితం కూలిపోవడం జరిగింది. ఉండటనికి ఇల్లు లేక వేరే ఇంట్లో ఆశ్రయం పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీరికి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను గురువారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బంగారు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు భూమేష్, వైస్ ప్రెసిడెంట్ ఏ కుమార్, సభ్యులు అట్లా మహేందర్, సుంకరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీఏసీసీ లోగో ఆవిష్కరణ
## నేర నియంత్రణ ప్రధాన లక్ష్యం
### కౌన్సిల్ చైర్మన్ డా.రాజలింగు మోతె



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి15,(ప్రజాజ్యోతి):

విజిలెన్స్,యాంటీ కరప్షన్ కౌన్సిల్- (విఎసిసి) లోగోను రామకృష్ణాపూర్ పట్టణంలోని విఎసిసి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిల్ చైర్మన్ డా.రాజలింగు మోతె, అడ్వకేట్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రజా పోలీసు సంబంధాలను అభివృద్ధి చేయడం, సమాజం నుండి అవినీతిని, ఇతర సాంఘిక దురాచారాలను నిర్మూలిం చడమే లక్ష్యంగా కౌన్సిల్ పనిచేస్తారని అన్నారు. అవినీతిని నిర్మూలించడానికి, అవగాహన కల్పించడానికి పోలీసు, మీడియా, ప్రజలకు ఉమ్మడి వేదికగా కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. అన్ని రకాల నేర కార్యకలాపాలను నియంత్రించడానికి పోలీస్, మీడియా మద్దతుతో కౌన్సిల్ సభ్యులు పనిచేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దుర్గం వెంకటేష్, మోతె రవి, వేల్పుల మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, బాలు, సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా డిసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావుని కలిసిన ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి



నిర్మల్ ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి )



నిర్మల్ జిల్లా కేంద్రంలో గల డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు నివాస ములో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆశావహ అభ్యర్థి కోవ దౌలత్ రావు మొకాశి ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దౌలత్‌రావు మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించాలని ఆయనను కోరినారు. నాకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయటా నికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సామన్ పల్లి శేఖర్, మల్యా ల కరుణాకర్, కే డి ఆర్. సోషల్ మీడియా టీం అధ్యక్షులు కాత్లే బుచన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలు

**మాత జగదంబ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలు.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి



నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గోర్ బంజారాలు కలిసి కట్టుగా సాంప్రదాయక ప్రకారంగా మాత జగదంబ మరియు శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా అట్టహాసంగా జరు పుకొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ తుకారాం నాయక్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మి కతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాల హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ అన్నారు...అలాంటి వ్యక్తిను మనం ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజాన్ని ముందుకు తీసుకో వెళ్లాలని , ఇది గోర్ బంజారాల పండుగ అని అన్నారు బంజారాల ఆరా ధ్య దైవమైన శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు వీటికి రాజకీయాలకు తావివ్వకుండా లంబాడా జాతిని మన సమాజాన్ని ఆదర్శవంతమైందని అందరం కలిసి మెలసి జయంతి పండుగను జరుపుకోవాలని అన్నారు....
రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఐచ్ఛిక సెలవు మాత్రమే ప్రకటించింది కానీ ఫిబ్రవరి 15 న పూర్తి సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ తుకారం టి గౌరవ అధ్యక్షులు బలరాం నాయక్ భూక్య గోవింద్ నాయక్ డి యాదవ్ సంతోష్ నాయక్ బి భీమ్ రావు జాదవ్ అంబారావు రాథోడ్ జనార్దన్ నాయక్ బిక్షపతి బి రమేష్ మోహన్ సింగ్ రాథోడ్ రాజేందర్ జాదవ్ అశోక్ నాయక్ రాథోడ్ రోహిదాస్ నాయక్ జిల్లా కమిటీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యాన్ని గొడ్డలి పెట్టు

**జాన్వాడ్ క్రైస్తవులపై దాడి పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండించిన బి.ఎస్.పి జిల్లా కమిటీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి



నిర్మల్ జిల్లా పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో. బి ఎస్.పి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు మార రాజన్న మాట్లాడుతూ బుధవారం జన్వాడ క్రైస్తవులపై జరిగిన అక్రమ దాడి ఘటనకు సందర్శించిన క్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టును నిర్మల్ జిల్లా కమిటీ ద్వారా తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ ఘటన అప్రజా స్వామీకంగా భావిస్తూ దాడికి నిరసనగా బుధవారం చలో జన్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమార్ అక్రమ అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ప్రజా సామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది సర్వసత్తాక సార్వభౌమ లౌకిక వాద భారతదేశంలో మత పరమైనటువంటి ఘర్షణలకు తావిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్‌ల వైఖరిని తీవ్రంగా ఖండి స్తున్నాం ఆర్ఎస్ఎస్ కు వత్తాసు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి. ఒకనా టి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్న రేవంత్ రెడ్డి వైఖరిని ఖండిస్తున్నాం.
ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలియజేస్తున్నాం ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తూ అప్రజా స్వామిక పరిపాలన కొనసా గిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరికలు జారీ చేస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు మార రాజన్న తో పాటు నిర్మల్ జిల్లా ఇన్చార్జి నేర రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హైదర్, జిల్లా కార్యదర్శి మైలి రాజేశ్వర్, జోనల్ మహిళా కన్వీనర్ శ్రీమతి మసూరి అర్చన, నిర్మల్ జిల్లా మహిళా కన్వీనర్ శ్రీమతి లతా యాదవ్, నిర్మల్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ శ్రీమతి మంజుల, పట్టణ మహిళా కన్వీనర్ శ్రీమతి కరుణ, కో కన్వీనర్ శ్రీమతి తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

బహుజన టైమ్స్ ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 15




నిర్మల్‌జిల్లా పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ లాక్ ఆధ్వర్యంలో కళాశాల ఎదురుగా ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాకు రాష్ట్ర అధ్యక్షులు రాహుల్ జేవార్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలని దశాబ్దాలు పాటు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం అమలు చేయకపోవడం సిగ్గుచేటుగా మేము భావిస్తాను అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టు పరీక్ష చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ , 13వేల కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాలని, సొంత భవనాలు నియమించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ మైనార్టీల విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ లాగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కళాశాల ఎదురుగా ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాకు రాష్ట్ర అధ్యక్షులు రాహుల్ జేవార్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన అమలు చేయాలని దశాబ్దాలు పాటు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం అమలు చేయకపోవడం సిగ్గుచేటుగా మేము భావిస్తాను అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టు పరీక్ష చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియం బర్స్మెంట్, స్కాలర్షిప్ , 13వేల కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాలని, సొంత భవనాలు నియమించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ మైనార్టీల విద్యార్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్‌లాగారాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

## గ్రామ గ్రామాన సేవలాల్ జయంతి ఉత్సవాలు



నేరడిగొండ ఫిబ్రవరి 15( ప్రజాజ్యోతి):

మండలంలోని గ్రామ గ్రామాన బంజారాల ఆరాధ్యదైవం ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సద్గురు శ్రీ సేవాలాల్ మహరాజ్, 285వ జయంతి సందర్భంగా, బంజారాలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక, సంస్కృతిక, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో మండల ఎంపీపీ రాథోడ్ సజన్, ఆడే వసంతరావు, ఆడే గజేందర్,లు పాల్గొని,మాట్లాడుతూ ప్రతి ఒక్క బంజారా పౌరుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, రామారావ్ మహారాజ్, చూపిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరూ భక్తి శ్రదలతో మెలగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బంజారా మహిళలు, పురుషులు, మండలంలోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

## మానవత్వం చాటిన బాసర కానిస్టేబుల్ శ్రీనివాస్

బాసర ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)



నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు హైదరా బాద్ కు చెందిన ఓ కుటుంబం పుణ్యక్షేత్రానికి వచ్చారు.వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఓ చిన్నారి ఆలయ పరిసరాల్లో తప్పిపోయింది.దీంతో ఒక్కసారిగా చిన్నారి కనిపించకపోవడంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందారు.ఆలయ పరిసర ప్రాంతంలో తప్పిపోయిన చిన్నారిని ఎంతవెతికినా ఆచూకీ దొరక పోవడంతో వెంటనే వారు ఆలయ అధికారులకు సమాచారం అందిం చారు.అక్కడే విధులు నిర్వహిస్తున్న స్థానిక కానిస్టేబుల్.శ్రీనివాస్ కు ఆ చిన్నారి కంటతడి పెట్టడంతో అక్కున చేర్చుకుని వారి తల్లిదండ్రుల సమా చారాన్ని తెలుసుకొని చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పచెప్పాడు.దీంతో కానిస్టేబుల్ శ్రీనివాస్ ను తల్లిదండ్రులతో పాటు భక్తులు అభినందించారు.

## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):

సమాజ అభివృద్ధి పరిరక్షణ కోసం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ప్రబోధనలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని లంబాడి జేఏసీ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు తేజావత్ రాంబాబు నాయక్ అన్నారు. 295 వ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలనీలో గురువారం భక్తిశ్రద్ధలతో భోగి బండారు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తేజావత్ రాంబాబు మాట్లాడుతు జంతువులని నిషేధించడం చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం గిరిజన లంబాడి ప్రజలు స్థిర నివాసం ఏర్పరచుకొని మెరుగైన వ్యవసాయ విధానం నేర్చుకుని స్పష్టంగా జీవనం గడపాలని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ భావితరాలకు ఆదర్శంగా ఉండాలని సర్వమతాలను సమానంగా చూస్తూ పరులకు కీడు చేయకుండ మెలగాలని పేర్కొన్నారు. శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శాలను ఆదర్శంగా తీసుకొని అన్ని కులాలకు మతాలకు లంబాడి గిరిజన సమాజం ఆదర్శవంతమైనదనే భావనతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం 4 వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి నాయకులు బానోతు రామారావు, యువకులు సీతారాం నాయక్, తేజావత్ రామకృష్ణ నాయక్, దామోదర్ నాయక్,వాకుండత్ రవి నాయక్, కూన్సూత్ సతీష్, డాక్టర్ తేజావత్ రాధాకృష్ణ నాయక్, టి సరిత, కమలాబాయి, సరోజ, వనిత, తేజవత్ సాయి, ప్రతీక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సమ్మెలో పాల్గొనాలి



నేరడిగొండ ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి):

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక, రైతు,వ్యవసాయ కూలీల, వ్యతిరేక విధానాలకు నిరసనగ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆదేశాల మేరకు, గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తమ డిమాండ్ల సాధనకు రోల్ మామడ టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, సి ఐ టి యూ అధ్యక్షులు నక్కలక్ష్మణ్, కార్యదర్శి జితేందర్, లింగన్న, రాజశేఖర్ రెడ్డి, టోల్ ప్లాజా మేనేజర్ కు సమ్మె నోటీసు అందజేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బాసర ట్రీపుల్‌ఐటీని ప్రక్షాళన చేయండి

**-అవినీతిపై విచారణ చేపట్టండి**
**-రెగ్యూలర్ వీసీని నియమించాలి**
**-గుండెగాం పునరావాసం, బాసర ఆలయం**
**- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**
**-తానుర్ రైతుల కష్టాలపై ఎమ్మెల్యే పటేల్ ఆవేదన**
**- నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే ఏకరువు**

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 15,(ప్రజాజ్యోతి)



శాసన సభ్యుని హోదాలో పవార్ రామారావు పటేల్ మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో తన గళాన్ని విని పించారు. తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలం దరికీ కృతజ్ఞతలు తెలియజేసి.. మొదటి ప్రసంగంలోనే అవినీతిపై తనదైన శైలిలో మాట్లాడారు. ప్రతిష్ఠాత్మక బాసర ట్రీపుల్‌ఐటీకి అవినీతి చెదలు పట్టాయని, ప్రక్షాళన చేయాలని స్పీకర్ సమక్ష్యం లో తెలియజేశారు. గత ఎనిమిదేళ్లుగా ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్‌తో ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. అవినీతికి పాల్పడిన వీసీని తక్షణమే తొలగించాలన్నారు. 8700 మంది విద్యార్థులున్న ట్రీపుల్‌ఐటీలో సమస్యలు రాజ్యమేలు తున్నాయన్నారు. డైరెక్టర్ కు ఎలాంటి అధికారాలు ఇవ్వకపోవడంతో పాలన కుంటుపడిందన్నారు. 18 నెలలుగా వీసీ పర్యవేక్షణ లేదన్నారు. కళాశాలల్లోని తరగతి గదులలో విద్యార్థులకు మొబైల్స్ వినియోగం చేయవద్దు అనే నిబంధనను పకడ్బందీ అమలు చేయడం లేదన్నారు. హాస్టల్ లో ఒక్కో గదిలో ముగ్గురు బాలికలు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతు న్నా యన్నారు. యూనివర్సిటీలో గత ప్రభుత్వ హాయాంలో ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. హాస్టల్లో శౌచాల యాలు సరిగ్గా లేవని, భోజన వ్యవస్థ అధ్వాన్నంగా ఉందన్నారు. రూ. 12కోట్లతో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, దీనిపై విచారణ జరపాలన్నారు. 14 ఏళ్లుగా భవనాలకు పెయింటింగ్ వేయకపోవడంతో అధ్వాన్నంగా మారిందన్నారు.
అదే విధంగా విద్యార్థు లకు ల్యాప్ ట్యాబ్లు పంపిణీ చేయాలన్నారు. గత ప్రభు త్వం బాసర ఆలయ పునర్నిర్మాణానికి రూ. 50కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి రూ. 42 కోట్లను వెనక్కి తీసుకుందని తక్షణమే నిధులు మంజూరు చేసి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. పల్సికర్ రంగారావు ప్రాజెక్టు మూలంగా గుండెగాం వాసులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని, పునరావాసం కింద కేవలం కాగితాలకు మాత్రమే గత ప్రభుత్వం రూ. 90కోట్లు మంజూరు చేసిన ఇప్పటి వరకు బాధితులకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. తానూర్ మండలంలో వడగాళ్ల వానతో వెయ్యికి పైగా ఎకరాల్లో నష్టం జరిగిందని, సర్వే చేయించి రైతులను పరిహారం ఇవ్వాలని కోరారు. 10 నిమిషాల పాటు ఆయన అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను విన్నించారు.

# రబీ 2022-23 సి.ఎం.ఆర్. డెలివరీ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్




మహబూబ్ నగర్ ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతిబ్యూరో )

రబీ 2022-23 సి.ఎం.అర్. డెలివరీ ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రబీ సి.ఎం.అర్.డెలివరీ సమీక్షించారు . ఇప్పటి వరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి.ఎం.అర్)రబీ 2022-23 సీజను కు సంబంధించి 24 శాతం మేరకు మిల్లర్లు ఎఫ్. సి. ఐ కు సరఫరా చేశారని మిల్లర్లు రబీ 2022-23 సీజనుకు సంబంధించి మిగిలి ఉన్న 58109.98 మెట్రిక్ టన్నుల సి. ఏం. ఆర్. బియ్యాన్ని 29-02-2024 లోపు ఎఫ్.సి.ఐ కు సరఫరా చేయాలని ఆయన ఆదేశించారు.. ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యం అనగా 1240 మెట్రిక్ టన్నులు ఎఫ్. సి. ఐ కు సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రస్తుతము మిల్లర్ల దగ్గర అందు బాటులో ఉన్న గన్ని సంచులను జాగ్రతగా భద్రపరిచి శుభ్రముగా ఉంచు కొని సి. ఏం. ఆర్. బియ్యాన్ని ఎఫ్.సి.ఐ కు సరఫరా చేయాలని ఆదేశించారు. మిల్లర్లు తమ వద్ద ఉన్న గన్ని సంచులను శుభ్ర పరచుటకు అందు లో ఉన్న పురుగులను (కాప్రా) తొలగించుటకు తమ వెసులుబాటు / సౌలభ్యము కొరకు ఏదేని ఒక సంస్థను ఏర్పాటు చేసుకొనుటకు సూచించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, అదనపు కలెక్టరు, జిల్లాపౌర సరఫరాల అధికారి, కె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. ప్రవీణ్, మేనేజరు, ఎఫ్. సి. ఐ. మేనేజర్ అనిత్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు,పౌర సరఫరపరాల డి.టి.లు హాజరయ్యారు.

# పల్లె బస్సు ఎరుగని పల్లెలెన్నో




అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి)ఫిబ్రవరి 15:

జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గం లో అనేక పల్లె ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు లేక,అనేక ప్రాంతాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాలకు బస్సులు లేక గ్రామ ప్రజలు నడక ఇతర వాహనాలలో బయలుదేరాల్సి వచ్చింది.అలంపూర్ చౌరస్తా నుండి ఉండవెల్లి చుట్టుముట్టు గ్రామాలకు బస్సులు లేనందున ఉచిత ప్రయాణానికి నోచుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దీని విషయంలో నాయకులు ప్రతి గ్రామానికి పల్లె వెలుగు బస్సు వచ్చే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత బస్ మహాలక్ష్మి పథకానికి నోచుకోకపోవడంతో మహిళలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. దీని విషయంలో,పత్రికా విలేకరు ద్వారా కూడా గద్వాల్ డిపో మేనేజర్ కి సమాచారం తెలిపి అడిగితే డిపోలో సరిపడినటువంటి బస్సులు లేకపోవడం ద్వారా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు రావడం వాస్తవమే,కానీ ప్రభుత్వానికి గద్వాల డిపోకి ఎక్కువ బస్సులు పెంచాలని కూడా మేము తెలపరచడం జరిగింది, కొత్త బస్సులు మంజూరైన తర్వాత ప్రతి పల్లెకు సాధ్యమైనంత వరకూ వేయడం జరుగుతుందని డిపో మేనేజర్ మంజుల తెలపడం జరిగింది.

# ఉదారతను చాటుకున్న రమ్య ఇండస్ట్రీ అధినేత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు



గద్వాల్ ( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 15:

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంబంధించిన నిరుపేద చిన్నారికి గుండెకు రంధ్రం పడిన చిన్నారికి 10,000/- ఆర్థిక సహాయం అందించిన రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి మనసున్న మహారాజు,చిన్నారి వైద్యం కోసం సహాయం అందించడం జరిగింది, జిల్లా కేంద్రంలో శ్రీవల్లి 13 సంవత్సరాల ఈ చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషయంలో సోషల్ మీడియా ద్వారా రామాంజనేయులు అలియాస్ చిన్న మధు ద్వారా,గురువారం రోజు సోషల్ మీడియాలో వచ్చిన చిన్నారి గుండెకు రంధ్రం అనే ఈ విషయాన్ని బండ్ల రాజశేఖర్ రెడ్డి,రమ్య ఇండస్ట్రీస్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గమనించి శ్రీవల్లి అనే అమ్మాయి సర్జరీకి సహాయంగా 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు.మా పాప సర్జరీకి ఆర్థిక సహాయం అందించిన బండ్ల రాజశేఖర్ రెడ్డిని ఎప్పటికీ మరువమని వారికి రుణపడి ఉంటామని పాప తల్లి సరస్వతి కృతజ్ఞతలు తెలిపింది.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

రాజోలి, ఫిబ్రవరి 15, ప్రజాజ్యోతి :

ఏలాంటి అనుమతులు లేకుండా గురువారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషనుకు తరలించినట్లు ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాజోలి మండలంలోని పెద్ద ధన్వడ గ్రామానికి చెందిన కుర్వ రామకృష్ణ, తండ్రి రాముడు గురువారం అర్ధరాత్రి తుంగభద్ర నది నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్ తరలిస్తుడంతో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# అయోధ్య దర్శనానికి మహబూబ్ నగర్ నుంచి ప్రత్యేక రైలు

**ఆస్తా స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ను ప్రారంభించిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన మహబూబ్ నగర్ రైల్వేస్టేషన్ పరిసరాలు**

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతిబ్యూరో )

రామరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణ పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ లో తమ పార్లమెంట్ పరిధి నుంచి 1400 మంది రామ భక్తులతో అయోధ్య రామ మందిర దర్శనానికి వెళ్తున్న అస్తా స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రామ భక్తులతో మాట్లాడి క్షేమంగా దర్శనం చేసుకొని రావాలని సూచించారు.

**హోరెత్తిన జై శ్రీరామ్ నినాదాలు**

అయోధ్య దర్శనానికి వెళ్తున్న ఆస్తా ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రారంభించిన సందర్భంగా మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో జై శ్రీరామ్ నినాదాలతో మర్మోగాయి.

**భక్తులకోసం భోజనం పాకెట్స్ పంపిణి**

మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధి నుంచి అయోధ్యకు వెళ్తున్న రామ భక్తులకు భోజనం ప్యాకెట్ లను అంద జేశారు. అయోధ్య రామయ్య దర్శనం కోసం వెళ్తున్న వారికోసం తన వంతుగా ఈ ఏర్పాట్లు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో దేశంలో లోని లక్షలాది మంది రామ భక్తుల చీరకాల కల నెరవేరి ందని మహబూబ్ నగర్ నుంచి అయోధ్య రామయ్య దర్శనానికి ఇది తొలి స్పెషల్ రైలన్నారు. చాలా మంది భక్తులు అయోధ్య దర్శనానికి వెళ్లేందుకు ఆశ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మరో రెండు రైళ్లు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. రామ భక్తులు సంతోషంగా దర్శనం చేసుకుని తిరిగొచ్చేలా.. ట్రైన్స్ లో భోజనం, వసతి ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి కంపార్ట్మెంట్ కు ఒక ఇంచార్జ్ ని నియమించామన్నారు.




# సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురు వారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా గడియారం చౌరస్తా వద్ద గోర్సేనా ఆధ్వర్యంలో నిర్వహించిన శోభా యాత్ర లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాలు భాషా, లిపి పదికాలాలపాటు ఉండి భవిష్యత్తు తరాలకు అందించాలంటే, ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, అందుకే నాతో పాటు లంబాడ ఎమ్మెల్యేలు బాలు నాయక్ , శంకర్ నాయక్ మరియు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున లంబాడీ, గిరిజన ఉద్యోగుల కు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించే విధంగా అదే రోజు క్యాజువల్ లివ్ ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి జీవో జారీ చేశారు అని ఆయన చెప్పారు. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం మొత్తం స్వేచ్ఛగా జీవించే అవకాశం కలిగింది అని ఆయన చెప్పారు. హాస్టల్ లో ఉండి చదువుకునే విద్యార్థులు ఇతర విషయాలు గురించి ఆలోచిస్తూ భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, మీ తల్లిదండ్రులు కొండల్లో గుట్టల్లో ఉంటూ, మీ భవిష్యత్తు కోసం ఎంతో శ్రమకోర్చి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆశపడుతున్నారని కాబట్టి పది సంవత్సరాలు మంచిగా చదువుకుంటే భవిష్యత్తు బంగారుమాయమై మీ తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలు నిజం అవుతాయని ఆయన తెలి పారు. ఇప్పుడు తెలంగాణ స్వర్ణ యుగం అవు తుంది అని, నిరుద్యో గుల కోసం 2 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం ఇస్తుంది అని కాబట్టి ఆ ఉద్యోగాలకోసం కష్టపడి బాగా చదువుకోవాలని, ఉద్యోగాల కోసం ఉద్యమాలు చేయా ల్సిన అవసరం లేదు అని, మనకోసం మన కుటుంబ కోసం బంగారు బాటలు వేసుకుందాం అని అన్నా రు. బంజారా జాతి మొత్తం ఒకే జెండా క్రిందకు రావాలని, పది వర్గా లు పది జెండాలు కాకుండా సేవా లాల్ మహారాజ్ జెండా క్రిందకు వచ్చి బంజారా అభివృద్ధి కి పనిచేయాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, రమేష్ నాయక్, చంద్రనాయక్, తులసి రాం నాయక్, చత్రపతి నాయక్, కిషన్ నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం.

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తా**

**మార్కెట్ యాడ్ లో రైతులకు మధ్యాహ్నం భోజనం**

**ఔటాన్ ప్రకారం ధర నిర్వహించాలని టెండర్దారులకు సూచన సూచన**

**వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే**

అచ్చంపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి



వేరుశనగ పంట విక్రయించడానికి వచ్చిన రైతులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో భోజనం ఏర్పాటు చేస్తామని, రైతులందరికీ గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం అచ్చంపేట పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. రైతులు ఒకే సమయంలో పెద్ద సంఖ్యలో రావడం వల్ల ఇబ్బందు లు ఏర్పడుతున్నాయి. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. రైతుల అభిప్రాయం మేరకు ఔటాన్ తీసిన తర్వాత గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. 15 రోజుల లోపు రైతులకు డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఒక క్వింటాలు పలుకు రూ .15000 కొనుగోలు చేసి వ్యవసా యం చేస్తే గిట్టుబాటు ధర కల్పించ కపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతు న్నామని రైతులు ఎమ్మెల్యేతో విన్నవిం చారు.రాత్రి టైంలో రైతులకు ఇబ్బందు లు కలక్కుండా మార్కెట్ యార్డులో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని మార్కెట్ కార్యదర్శి కి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కట్టిన చర్యలు తప్పవు

**అమ్మాయిల నివేదిస్తే వెంటనే ఈ నెంబర్ కి 8712670398 లేదా డయల్ 100 కాల్ చేయండి : ఏ ఎస్సై శ్రీదేవి**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి15:

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, ఆదేశాల మేరకు కోస్గి మండలం,గుండుమల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై శ్రీదేవి గారు మాట్లాడుతూ... స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిల ని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు.విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షి టీం పోలీసులు బాల రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం



మానవపాడు,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15.

పంచాయతీ రాజ్ డిఈఈ వనపర్తి కె.బి నరేంద్ర కుమారుడు అయిన కె బి.రాజ వెడ్స్ కె.లవణ్య ల కర్నూలు నందు గురువారం రావూరి పంక్షన్ హల్ నందు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి జెడ్పీటీసీ కశపోగు రాజు ఉండవల్లి ఎంపిపి కుమారుడు నరసింహులు,వైస్ ఎంపిపి దేవన్న,ఉండవెల్లి మాజీ సర్పంచ్ రేఖా వెంకటేష్, చంద్రశేఖర్ నగర్ మాజీ సర్పంచ్ రాంబాబు,చండూర్ మాజీ సర్పంచ్ నరసింహ,నరేష్, ప్రకాష్, మరియు తదితరులు ఉన్నారు..

# పాప గుండెకు రంధ్రం

**దాతలు సహకరించి మా పాప ప్రాణాన్ని కాపాడండి సరస్వతి తల్లి**

గద్వాల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15:



జోగులాంబ గద్వాల జిల్లా,సరస్వతి భర్త రాజేష్ అను మేము జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేటు సమీపంలోని శివాలయం దగ్గర పూరి గుడిసెలో నివసిస్తున్నాము. మాది నిరుపేద కుటుంబం, మాకు నలుగురు ఆడ పిల్లలు. శ్రీవల్లి, నిహారిక, భానుశ్రీ ,అని,నేను ప్రతి రోజు ఇండ్లుల్లా పని చేస్తాను ఇల్లలో పని చేస్తూ జీవనం సాగిస్తు,నా భర్త కూలి పనులు చేసిన వచ్చిన డబ్బులతో మా కుటుంబం జీవనం కొన సాగుతుం ది.గత కొన్ని రోజుల నుండి మా పెద్ద కుమార్తె అనారోగ్య సమస్యల నుంచి బాధపడతు ఉంది.ఇటీవల కాలంలో డాక్టర్లను సంప్రదించగా డాక్టర్లు పాపకు గుండెకు చిన్నగా రంధ్రం ఏర్పడిందని,రంధ్రం పడిన గుండెకు వీలైనంత త్వరగా సర్జరీ చేయించుకోవాలని సూచించారు.మా కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున మేము పని చేసుకుంటే తప్ప తినలేని పరిస్థితుల్లో మేమున్నాము ఈ సమయంలో ఇలాంటి సమస్య రావడంతో ఏం తోచనీ స్థితిలో మేమున్నాము సర్జరీ చేయించు కోలేని పరిస్థితిలో మేము ఉన్నాము.కావున దాతలు ఎవరైనా ముందుకు వచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కన్నీటితో,రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాము. పాప గుండె ఆపరేషన్ కి డాక్టర్ నాలుగు లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వివరించారు.మా పాపకు గుండె ఆపరేషన్ కు ఎవరైనా దాతలు సహకరించి సహాయం చేసి,నా కుమార్తె ప్రాణం ను కాపాడాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాము.మా యొక్క ఫోన్ పే,నంబర్స్ 9985352790.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవయవ దానంపై అవగాహన సదస్సు




**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 15 :** గురువారం రోజున భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సదాశయ ఫౌండేషన్ మరియు జీవన్ దాన్ ఆధ్వర్యంలో అవయవ, శరీర ,నేత్ర దానాలపై అవగాహన సదస్సు నిర్వహించి మెడికోల అపోహలు తీర్చడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాళోజి శరీర దాన స్ఫూర్తితో ఈ సంస్థ ప్రారంభం చేసి ఇప్పటివరకు 1000 పైగా నేత్రాదానాలు,100 పైగా శరీరదానాలు, 90 పైగా అవయవ దానం చేసి మానవ మనుగడకు తోడ్పడినామని తెలిపారు.కార్యదర్శులు లింగమూర్తి,భీష్మాచారి నేత్ర,శరీర దానాలపై అవగాహన కల్పించారు.జీవన్ దాన్ హైదరాబాద్ ప్రతినిధులు డాక్టర్ భానుచంద్ర, గారు అవయవ దానంపై తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్న తీరును అవయవ దాన ఆవశ్యకతను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.పి.అర్. ఓ మహిపాల్ జీవన్ దాన్ ద్వారా అవయవ దానం చేసిన వారు,లబ్ధి పొందిన వారి వివరాలు తెలిపారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు దేవుడే ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ సదాశయ సేవలను, జీవన్ దాన్ కృషిని ప్రశాంసించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేశం తో పాటు అన్ని విభాగాల ప్రొఫెసర్స్ ,130 మంది మెడికోలు పాల్గొన్నారు.సదాషయ ఫౌండేషన్ సోదర స్వచ్ఛంద సంస్థలైన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జె. సి.డాక్టర్ రాజు అరుముళ్ల ,శ్రీమతి రజని HMDA వ్యవస్థాపకులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి కళాకారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**ఉద్యమ కళాకారులు నక్క లింగన్న యాదవ్, గుగ్గిళ్ళ ఎల్లన్న**



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ ఫిబ్రవరి 13న నల్లగొండలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పాటలు పాడిన తెలంగాణ సాంస్కృతిక సారథి (టిఎస్ఎస్) కళాకారులు మద్దెల సందీప్, అతని బృందంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జనగామ జిల్లా ఉద్యమకారులు నక్క లింగన్న యాదవ్, గుగ్గిళ్ళ ఎల్లన్న బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉద్యమకారులు గజవెల్లి శివాజీ, చట్ల కుమారస్వామి, మాచర్ల రమేష్, చెరుపెల్లి సునీల్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**శాయంపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** శాయంపేట సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్ రావు ను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సిఐ విధినిర్వహణలో మండల కాంగ్రెస్ నాయకులు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పత్తిపాక ఎంపీటీసీ గజ్జి ఐలయ్య మారేపల్లి బుజ్జన్న, చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి వలి హైదర్, తడుక కుమారస్వామి చింతల రవిపాల్, రఫీ, మారపల్లి రాజు మారపల్లి రాజేందర్, రమేష్ తిరుపతి కొమ్ముల భాస్కర్, వీరన్న, పత్తి శీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



**శాయంపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామం యూత్ అధ్యక్షుడి సోదరుడి వివహ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా యువజన నాయకులు కొత్తగట్టు సాయిక్రిష్ణ యూత్ అధ్యక్షుడు సునీల్ ఎంబటి రాజు చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్

**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 :** గురువారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ కమీషనర్ గా టి. రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది?

- ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- అభివృద్ధి గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు
- బిఆర్ఎస్ పై నమ్మకం లేకనే ప్రజలు కాంగ్రెస్ కి పట్టంకట్టారు
- కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ సభలు నిర్వహించడం హాస్యాస్పదం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగ సతీష్ విమర్శ



**గూడూరు ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ అన్నారు ఈ మేరకు ఆయన గురువారం గూడూరులో విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం, నిరుద్యోగ యువత కోసం, రైతుల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు . ప్రాజెక్టుల పేరుతో అక్రమంగా సంపాదించుకున్న కెసిఆర్ ,హరీష్ రావు ,కేటీఆర్ నేడు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు పదేళ్ల కుటుంబ పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ముఖ్యంగా నిరుద్యోగ యువత రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం పై నమ్మకం లేకనే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు అలాంటి తెలంగాణ ప్రజానీకం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని పేర్కొన్నారు . ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కూడా కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం పై టీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.తెలంగాణలో అద్భుతం సృష్టించామని గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ కు నేడు మేడిగడ్డ పరిస్థితి కనిపించడం లేదా అని అన్నారు. కట్టెలో కాలేవరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడడం సిగ్గుగా ఉందన్నారు. ప్రజలపై మమకారం ఉంటే ప్రజా సమస్యలపై నిజంగా పోరాటం చేయాలనుకుంటే అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు హాజరు కావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనబడని ప్రజా సమస్యలు అధికారం పోగానే వారికి కనపడుతున్నాయా అని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి కుటుంబ పాలన కొనసాగించిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు సరైన సమాధానం చెప్పారని, మళ్ళీ ప్రజల్లో మెప్పు పొందేందుకు ఆ పార్టీ నాయకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని పేర్కొన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల ను అమలు చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ,అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు .ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకొని నడుచుకోవాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల చేతుల్లో దెబ్బలు తినక తప్పదని ఆయన హెచ్చరించారు.


## సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా పరిధి శనిగాపురం సేవాలాల్ గుడి వద్ద సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మాజి ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని భోగ్ బండారు నిర్వహించారు అనంతరం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న నాయక్ మాట్లాడుతూ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతంలో రాంజీ నాయక్ తండాలో భీమా నాయక్ ధర్మినీ యాడీలకు జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు బంజారా లు సంచార జీవనం సాగిస్తుంటే వారికి స్థిర నివాసం ఏర్పడి తండాలను ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజును బంజారా లు ప్రత్యేక కొలవాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లాలోని 18 మండలాలలో నేడు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు సేవాలాల్ మహారాజ్ మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు సేవాలాల్ మహారాజ్ ఏక్ సాత్ ఉండాలని ప్రపంచంలోని గోర్బంధాలను ఏకం చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ మహారాజ్ మహిమలు చూసి ఆనాడు గోల్కొండ కోట బంజారాహిల్స్ ను ప్రజా కార్లు అప్పజెప్పారు అంతటి ఘన చరిత్ర కలిగిన సేవాలాల్ మహారాజుని అందరూ కొనియాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో శనిగాపురం మాజీ సర్పంచ్ గుగులోతు రాజు నాయక్ సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక కౌన్సిలర్ హరినాయక్ పదో వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను బోడ రమేష్ నాయక్ ధరావత్ బన్సులాల్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధావత్ రాంబాబు నాయక్ సురేష్ నాయక్ సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు స్రవంతి మోహన్ నాయక్ పూజ బాయ్ లాలూ నాయక్ వంశీకృష్ణ శ్రీకాంత్ రవి కుమార్ బాదావత్ బిక్షం నాయక్ మహిళలు అమలాబాయి మీనా భాయ్ మౌనిక లక్ష్మీబాయి . కరుణావత్ వెంకన్న నాయక్ డాక్టర్ కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

* ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు మారెపల్లి రాజేందర్



**శాయంపేట ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** ఈనెల 16న పోచం మైదానం లో జరిగే కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు మారపల్లి రాజేం దర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికులకు కనీస వేత నం చెల్లించడంతో పాటు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ తో నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి, కనీస వేతనాలను గెజిటెడ్ చేసి అమలు చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సమాజ భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలి, ఉపాధి హామీ పథకం బలోపేతం చెయ్యాలని సమ్మె నిర్వహించబడుతుందన్నారు.

## భూపాలపల్లి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన టి. రాజేశ్వర్



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఫిబ్రవరి 15:** గురువారం రోజున భూపాలపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా, టి. రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసినసమావేశంలో మున్సిపల్ పన్నుల వసూలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా 100% వసూలు చేయాలి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల సిబ్బంది వారికి బొకేలు ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెకు యుయస్పిసి మద్దతు




నేడు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

**తొర్రూరు, ఫిబ్రవరి 15 ( ప్రజా జ్యోతి ) :** నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిపివేయాలని , కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16 న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తొర్రూరు డివిజన్ (యుయస్పిసి)పక్షాన సంపూర్ణంగా బలపరుస్తున్నది. ఈ సందర్భముగా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మురళీ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలతోపాటు మధ్య తరగతి ఉద్యోగులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు, ఉద్యోగ భద్రత లేదు. ఏళ్ళ తరబడి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగిస్తున్నారు. గత పదేళ్ళలో ఆదాయపన్ను స్లాబులను సవరించలేదు, రాయితీ మొత్తాన్ని పెంచలేదు. అన్ని వస్తువులపై జివిఎస్టీ వసూలు చేస్తూ వేతన జీవులపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి, కార్పోరేట్లకు మాత్రం పన్నుల్లో రాయితీలు కల్పించారు. రైతులు, కార్మికుల సమస్యలతో పాటు ఆదాయపన్ను శ్లాబులు సవరించాలని, రాయితీ పరిమితిని పెంచాలని, సీపీ ఎస్, పీఎఫ్ ఆర్ డి ఏ లను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని, ఎన్ ఈ పీ -2020 ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ.. సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బందుకు సంపూర్ణముగా మద్దతు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మురళీ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బుధవారం శ్రీనివాస్, నరేందర్, బిక్షపతి, కొలుపుల శ్రీనివాస్, ఐలయ్య, యాకు, సైదులు, శ్రీనివాస్, బాలాజీ, రవీందర్, శ్రీనివాస్, సురేష్, రవీంద్ర కుమార్, యాకన్న, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావంగా నిరసన తెలిపారు.

## అంత్యక్రియలకు రూ 10 వేలు సహాయం



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లి కార్జున నగర్ కి చెందిన సుజాత అనారోగ్యంతో గురువారం మరణించిం ది. స్థానికులు ద్వారా ఈ సమాచారం అందుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మేకల రాము యాద వ్ అందుబాటులో లేక పోయినప్పటికి, తన వంతుగా రూ 10 వేల రూపాయలను బీఆర్ ఎస్ నాయకుడు బైరు అనిల్ ద్వారా మృతురాలి కుటుంబానికి పంపించా రు.అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మేకల రాము యాదవ్ కి మృతురాలి కుటుంబీకు లు కృతజ్ఞతలు చెప్పారు.

## గూడూరులో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు




**గూడూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 285వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజార (గోర్ ) జాతి ఉన్నతి కోరుకుంటూ, తాను మందు, మాంసాహారాలకు దూరం ఉంటూ, జంతుబలి చేయకూడదని, సంచార జీవనం కొనసాగిస్తూ బ్రతుకుతున్న బంజార సమ్మాజానికి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవించాలని హితబోధ చేసేవారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉత్సవకమిటి అధ్యక్షులు అంగోతు ధర్మనాయక్ , ప్రధాన కార్యదర్శులు భూక్య సురేష్ నాయక్ , వాల్యా నంద కన్నె గురు స్వామి , అధ్యక్షులు భూక్య బాలు నాయక్, వాంకుడొత్ భరత్ నాయక్ .గోపినాధ్, అతిధులు గా శ్రీ నునావత్ రమేష్ నాయక్, వాంకుడోత్ కొమ్మాలు, ఉపాధ్యాయులుశ్రీ వాంకుడోత్ రాముడు,శ్రీ శ్రీనివాస్, వీరన్న , మంగీలాల్,కిషన్ , వీరన్న , మంగ్య ,రాజ్ కుమార్ , ఉపాధ్యాయినిలు వనజ, విజయ , రజిత గారు,స్థానిక హెడ్ కానిస్టేబుల్ బిచ్య గారు, ఎంపీడీవో ఆఫీస్ నుండి కరణ్ సింగ్, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి మెడికల్ ఆఫీసర్ , సర్దార్ మరియి మండలంలోని పంచాయతీ కార్యదర్శి లు, మాజీ సర్పంచ్ లు,విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ నేతలు

**మౌలాలి, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):** ఉత్సవాలను అన్ని వర్గాలు వారు కలిసి మెలిసి జరుపుకుం టేనే వాటికి సార్ధకత ఏర్పడుతుందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురు వారం ఆమె, బీజేపీ నాయకులతో కలిసి మల్లన్న గుడి జాతరకు హజరైనారు. ప్రత్యేక పూజలో పాల్గొని మల్లన్న స్వామి ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ జాతరకు హజరైన మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటెల రాజేం దర్ ను, కార్పొరేటర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, ప్రత్యేక పూజకు హాజరైన వారిరువురిని పూలబొకే, శాలువలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ... మల్లన్న జాతరను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మల్లన్న స్వామి ఆశీర్వా దంతో ప్రజలు ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రసన్న కుమారి, వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**మరిపెడ,ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మరిపెడ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు తానంచర్ల, సెయింట్ ఆగస్టిన్,భారతి విద్యా మందిర్, వీరారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు, రామ్మోహన్ వెంకన్న ల తనిఖీ బృందం అంతర్గత మార్కుల పరిశీలన చేయడం జరిగింది. వారు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించే రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులతో పాటు విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాత్మక పద్ధతులను వివరించే చార్ట్ ల వివరాలను తనిఖీ బృంద సభ్యులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పలువురి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు . ఈ సందర్భంగా అనంతరావు మాట్లాడుతూ మార్చి మాసంలో జరగనున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా తొలుత పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించేందుకు అంతర్గత మార్కుల పరిశీలన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తానంచర్ల హెచ్ఎం అనిత, సెయింట్ అగస్టిన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్రాన్సీ, వీరారం హెచ్ ఎమ్ లక్ష్మీ నిర్మల, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపాల గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

మునగాల ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):– మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో గురువారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ సోమపంగు మోహన్,కాంగ్రెస్ పార్టీ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు వరికల రమేష్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో రేపాల గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలని రేపాల గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఉపాధ్యక్షులు మెగిచెర్ల రాజేష్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గండు జితేందర్, శివాలయం చైర్మన్ మెరుగు ముత్తయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల ప్రభంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లి అమృత రెడ్డి, పల్లి జాన్ రెడ్డి , వట్టికూటి శ్రీనివాస్, బెజవాడ శ్రీనివాస్, బెజవాడ శ్రీనాథ్, మాజీ యూత్ అధ్యక్షుడు వరికల కృష్ణ, బెజవాడ శ్రీను, బెజవాడ నాగయ్య, బెజవాడ కార్తీక్, అలగడప రమేష్, మెరుగు గుమ్మడి, సోమపంగు సైదులు, గండు పరుశరాములు , గండు కృష్ణ , బెజవాడ మురళి, మాజీ దేవస్థానం డైరెక్టర్ బెదవాడ రమేష్, మెగిచెర్ల పరశురాములు, మెగిచెర్ల సత్యం, బెజవాడ పెద్ద మట్టయ్య(బ్యాంకు) తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య కార్మిక రైతాంగ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈనెల 16న చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ పట్టణంలోని



బాలాజీ నగర్ గోదాముల్లో హమాలీ కూలీలను సమ్మెలో పాల్గొనాలని చైతన్య పరుస్తూ మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను తక్షిణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బలవంతంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరించుకోవాలని కనీస వేతనం 26,000 అసంఘటిత కార్మికులకుఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఉపాధి చట్టాన్ని విస్తరించి పనిరోజులు 200 రోజులకు పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలగా కేంద్ర ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతత విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొండలు శ్రీనివాసు, గౌరీ నాయుడు, గోవిందు, శీను, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం


**–ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు**
**హుజూర్ నగర్ ఎస్.ఐ ముత్తయ్య**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి) సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య అన్నారు. గురువారం హుజూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని మహిళల రక్షణ కోసమే షీటీమ్స్ ఏర్పాటు చేసారని,సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్.ఐ ముత్తయ్య వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ అవేర్నెస్ తో పాటు జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు, మహిళల భద్రత మరియు రక్షణ,100 డైల్ , సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు,టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థి, విద్యార్థినిలకు ఎస్.ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి ఇతర పోలీసు సిబ్బంది మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన రామాపురం పల్లెదావఖాన నిధులు మంజూరు!

అధికారుల నిర్లక్ష్యంతో ఆగిపోయిన భవనం

నడిగూడెం,ఫిబ్రవరి 15. ప్రజా జ్యోతి: మండలం లోని రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పల్లె దావఖా న భవనం నిర్మించేందుకు, గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి స్థలం ఇవ్వగా 18 లక్షలు మంజూరు అయినాయి. కానీ పాలకవర్గ సభ్యులు స్థలాన్ని తీర్మానం చేసి ఇవ్వగా, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్థల మార్పిడి చేసి పట్టా ఇవ్వాల్సి ఉండగా ఆశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో దావకాన భవనం నిలిచిపోయింది. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థలాన్ని మార్పిడి చేసి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## ఆయుః ప్రామాణాన్ని పెంచే... ఆయుర్వేదాన్ని బ్రతికించండి, ఆదరించండి :గురూజీ మనోహర్ స్వామి

### మిర్యాలగూడ లో మూడు రాష్ట్రాల ఆయుర్వేద వైద్యుల మహా సమ్మేళనం

### ప్రకృతి ప్రసాదించిన ప్రతి మొక్క ఆయుర్వేద గుణాల సమ్మిళతమే

మిర్యాలగూడ, ఫిబ్రవరి 15, ( ప్రజా జ్యోతి ): మానవుని ఆయుః ప్రమాణాలను పెంచే సనాతన ఆయుర్వేద సిద్ధ వైద్యానికి తిరిగి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు... ప్రజలు ఆదరించాలని.... ఆయుర్వేద పండితుడు, స్వామి శివానంద సిద్ధ వైద్య పీఠం గురువు మనోహర్ స్వామి కోరారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని యాద్గార్ పల్లి రోడ్ లోని శుభోదయం కన్వెన్షన్ హాల్లో తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఆయుర్వేద వైద్యుల మహా సమ్మేళనాన్ని నిర్వహించారు. దాదాపు 100మంది పాల్గొన్న ఈ సమ్మేళనంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ మానవుడికి స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రకృతి ఎన్నో మూలికలను ప్రసాదించిందని అన్నారు. మన వంటింట్లో వాడే దినుసుల తోటే అనేక రోగాలను నయం చేసే వైద్య విధానం ఆయుర్వేదానికి సొంతమన్నారు. వేద కాలం నుండి ఆయుర్వేద వైద్యం కొనసాగుతుందన్నారు.చరకుడు, శుశ్రుతుడు, పతంజలి లాంటి మహా ఋషులు ఆయుర్వేద వైద్యంతో అనేక అద్భుతాలు సృష్టించారన్నారు. ప్రాచీన భారతదేశంలో వైద్యశాలలంటూ ఉండేవి కాదని,ప్రతి ఇంటిలో వంటగది వైద్యశాలగా ఉ ఒడేదని గుర్తు చేశారు. మారుతున్న కాలంతో పాటు కల్తీ ఆహారం తీసుకోవడం వలన అనేకమంది త్వరగా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. దీనివలన జీవన ప్రమాణం తగ్గిపోయి మృత్యువాత పడుతున్నారని అన్నారు. క్యాన్సర్,అల్సర్, ఎయిడ్స్ వంటి మందులకు లొంగని దీర్ఘకాలిక వ్యాధులను సైతం నయం చేసే గుణం ఆయుర్వేద వనమూలికలకు ఉందని అన్నారు. తక్కువ ఖర్చులోనే సామాన్యులకు అందుబాటులో ఉండే ఆయుర్వేద వైద్యాన్ని ఆదరించాలని కోరారు.ప్రభుత్వం కూడా ఆయుర్వేద వైద్యానికి గుర్తింపునిచ్చిందని, దేశవ్యాప్తంగా ఆయుర్వేద వైద్యానికి పునర్వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నేడు కంటి రోగాలకు ఉచితంగా మందు పంపిణీ:– ఆయుర్వేదం వైద్య ప్రచారంలో భాగంగా శుక్రవారం శుభోదయం కన్వెన్షన్ హాల్లో కంటి జబ్బుల బారిన పడ్డ వారికి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు గురూజీ మనోహర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు



చెందిన ఆయుర్వేద వైద్యులు గోదావరిఖనికి చెందిన చిదురాల రవీందర్,కర్ణాటకకు చెందిన డీజీ రవికుమార్,సురేంద్ర నాయుడు,తిరుపతికి చెందిన కృష్ణంరాజు,కడపకు చెందిన చిరాయిష్ ఖాదర్ ,కృష్ణా,ఖమ్మం జిల్లాలకు చెందిన సత్యనారాయణ, దుర్గాప్రసాద్, హైదరాబాద్ కు చెందిన వాసు, మిర్యాలగూడ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, తోపాటు సుమారు 100 మంది వైద్యులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతితో దేశానికి వన్నె..

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి: సేవాలాల్ మహరాజ్ ఆశయాలను సాధించాలని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. గురువారం కోదాడ లో ప్రభుత్వ





పరంగా సేవాలాల్ జయంతి నిర్వహించి మాట్లాడారు. గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి సేవాలాల్ అన్నారు. ఆయన త్యాగం తోనే గిరిజనులు విద్యా పరంగా సామాజికంగా అభివృద్ధి సాధించారన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో సాధించిన అభివృద్దే ఆయనకు ఇచ్చే నివాళులు అన్నారు.

ప్రభుత్వం సేవాలాల్ జయంతికి గిరిజనులకు ప్రత్యేక సెలవు కేటాయించి సముచిత స్థానం కల్పించిందన్నారు. గిరిజనులకు ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తానన్నారు. గిరిజన సంస్కృతి దేశానికి వన్నె తెచ్చిందన్నారు. గిరిజనుల జీవన విధానం నాగరికత చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు పలువురు ప్రసంగించారు. గిరిజన సంస్కృతిని ప్రతిభంభించే విధంగా నృత్య రూపకాలు ప్రదర్శించారు. గిరిజన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్,ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, ఎంఈఓ సలీం షరీఫ్, గిరిజన సంఘాల నాయకులు సైదా నాయక్, హనుమన నాయక్, హాజి నాయక్, రాజు నాయక్, నందలాల్ తదితరులు పాల్గొన్నారు..

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

నాగారం, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి: ఈనెల 20వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం లోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే టి యు డబ్ల్యు జే ఐ జే యు సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి



శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. గురువారం నాగారం మండల జర్నలిస్టులకు సర్వసభ్య సమావేశ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి యు డబ్ల్యు జే ఐ జే యు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వీరమల్లు శ్రీనివాస్ నరేష్ వెంకన్న భాష లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీ బడ్జెట్ 74.80 కోట్లు

### ఆదాయం 37.4 కోట్లు, వ్యయం 37.4 కోట్లు

### మిగులు బడ్జెట్ నిల్.. ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు.

కోదాడ కోదాడ టౌన్ 15 ఫిబ్రవరి ప్రజా జ్యోతి కోదాడ మున్సిపాలిటీ కి సంబంధించిన బడ్జెట్ ను గురువారం






మున్సిపల్ కార్యాలయం లో జరిగిన బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్ లు ఆమోదించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 74.80 కోట్ల తో అధికారులు బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించారు. ఇందులో వివిధ రూపాలలో వచ్చే ఆదాయం 37.4 కోట్లు కాగా, అభివృద్ధి పనులు, వ్యయం కోసం 37. 4 కోట్లు ప్రతిపాదించారు. మిగులు బడ్జెట్ ఏమి లేదు. అధికారులు ప్రతిపాదించిన వ్యయాల లో పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు 2.42 కోట్లు, సీ సీ రోడ్లు, డ్రైనేజ్ లు, ఇతర అభివృద్ధి పనుల కోసం 17.55 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణ కోసం 2.68 కోట్లు, విద్యుత్ బిల్లు ల చెల్లింపులు 0.95 కోట్లు, సిబ్బంది జీతభత్యాల కోసం 6. 35 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రతిపాదించారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు సభ్యులు ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, కమీషనర్ రమాదేవి, పలువురు సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే దఫాలో నాలుగు ఉద్యోగాలు సాధించిన రాము

నాంపల్లి,ఫిబ్రవరి,15(ప్రజాజ్యోతి): మండలంలోని రాందాస్ తండా గ్రామానికి చెందిన మెగావత్ రాము ఒకే దఫాలో నాలుగు ఉద్యోగాలు సాధించాడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో ఎస్సైగా, పోలీస్ కానిస్టేబుల్, గ్రూప్ –4, ఎస్ ఎస్ సి మల్టీ టాస్కింగ్(నాన్ టెక్నికల్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించడంతో కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు నవీన్, అనిల్, అనిత, తదితరులు



ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎస్సైగా శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.

## గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

### రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): మోడీ ప్రభుత్వ కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగు గ్రామీణ భారత్ బంద్ లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ లు పిలుపునిచ్చారు.గురువారం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక,మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ వి కళాశాల నుండి పాత బస్టాండ్,పూల సెంటర్,పి ఎస్ ఆర్ సెంటర్,వాణిజ్య భవన్,శంకర్ విలాస్ సెంటర్ మీదుగాకొత్త బస్టాండ్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ కి సంఘీభావం ప్రకటించి వారు మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు.ఆక్స్ ఫామ్ నివేదిక ప్ర కారంగా దేశంలో 80 కోట్ల మంది దరిద్రరేఖకు దిగువన మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది తప్ప హామీలను నేటికీ అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు పూనుకున్నదిని విమర్శించారు.సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు.రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఆందోళన ఫలితంగా 750 మంది రైతులు చనిపోయారని వారి కుటుంబాలకు ఇప్పటివరకు కనీసం పరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఢిల్లీకి తమ హక్కుల కోసం రైతులు తరలివస్తుంటే బిజెపి ప్రభుత్వం రోడ్లపై మేకులు కొట్టి అదే విధంగా రైతులపై బాష్ప వాయు ప్రయోగాలు చేసి లాఠీ చార్జి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 42 చట్టాలను కుదిస్తూ నాలుగు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి చట్టాలను కుదించడం ఫలితంగా హక్కులను కోల్పోయే పరిస్థితి దాపరించి దని ఆందోళన వ్యక్తం చేశారు.స్వాతంత్రానికి ముందున్న 18 గంటలు పని చేసే విధానాలు నేడు మోడీ ప్రభుత్వం అమలు చేయబోతుందని అన్నారు.దీనికి వ్యతిరేకంగా కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు.స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసే పద్ధతుల్లో చట్టం తేవాలనికోరారు.పేద,మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలిడిమాండ్ చేశారు.గిట్టుబాటు ధరల కోసం ఆందోళన చేస్తున్న నలుగురు రైతులపై ఒక విలేకరిపైన వాహనాన్ని ఎక్కించి వాళ్ళ చావు కారణము అజయ్ మిశ్రా కుమారుడు కారణం కావడం అయ్యారని అన్నారు.విద్యుత్ సంస్కరణ బిల్లును 2022 ఉపసంహరించాలని అలాగే కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26,000 రూ లు ఇచ్చే పద్ధతిలో చర్యలు చేపట్టాలిడిమాండ్ చేశారు.అందరికీ ఉద్యోగ భద్రత కల్పించలనికోరారు.ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి ఉపాధి కార్మికులకు 200 రోజులు పని దినాలకు పెంచి పెరుగుతున్న



ధరలకు అనుగుణంగా రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు.అలాగే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.కేంద్ర బడ్జెట్ లో 2 లక్షల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైల్వే రక్షణ విద్యుత్ తో సహా ప్రభుత్వ రంగ సంస్థలను పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటీకరణ చేయరాదని నేషనల్ మనీ ట్రైజేషన్ పైప్ లైన్ ఎన్.ఎం.పి ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదలను అరికట్టాలి,ఆహార వస్తువులు నిత్యవసరాలపై జిఎస్టి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పెట్రోల్,డీజిల్,కిరోసిన్ గ్యాస్ పై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని సూచించారు.రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులు గ్రామీణ పేదలకు కేరళ ప్రభుత్వం తరహాలో అందించాలని కోరారు.2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అటవీ సంరక్షణ చట్ట సవరణ నిబంధనలు ఉపసంహరించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసి కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని,కాంట్రాక్టింగ్ అవుట్సోర్సింగ్ వ్యవస్థలో పనిచేస్తున్నా వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలికోరారు. దళితులు, గిరిజనులు, మైనార్టీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్ట సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని అన్నారు.ప్రభుత్వ స్థలాలు గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి ఇంటి నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు ధనవంతులపై పన్నులు విధించాలిడిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగు గ్రామీణ భారత్ బంద్ లో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, దళిత బహుజన శ్రామిక రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చామకూరి నరసయ్య, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి, ప్రజాసంఘాల జిల్లా నాయకులుములకలపల్లి రాములు, పోరండ్ల దశరథ, గంట నాగయ్య, పోలబోయిన కిరణ్, భరత్,కొప్పుల రజిత,ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, ఎం రాంబాబు, వల్లపు దాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్, మేకనబోయిన శేఖర్ ,నిమ్మల ప్రభాకర్, గోపగాని రవి, నాగరాజు హరికృష్ణ నవీన్, వేల్పుల వెంకన్న, మందడి రామ్ రెడ్డి, మామిడి సుందరయ్య, అర్వపల్లి లింగయ్య,నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజం షుగర్ ఫ్యాక్టరీ ప్రభుత్వ పరం చేసుకోవాలి

### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : భోజనం నిజం షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పరం చేసుకొని రైతులకు, కార్మికులకు ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యే%శీ%డల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోధన్ నియోజకవర్గంలోని రైతులను, కార్మికులను, ప్రజలను ఆదుకోవాలంటే వెంటనే ప్రభుత్వం నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి, ప్రభుత్వ పరం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి కమిటీ సిఫారసును వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారం కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 100 రోజుల్లో చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారం దాహాన్ని తీర్చుకున్నారని, ప్రభుత్వ పరం మాత్రం చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా చొరవ చూపి, నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వపరం చేసి, ప్రజలను, కార్మికులను, రైతులను ఆదుకునేందుకు కమిటీ ఏర్పాటు లో సభ్యుడై ఉన్నందున వెంటనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. రెంజల్ మండలంలో గోదావరి మంజీరా నదుల నుండి భారీ ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు భారీ ఎత్తున టిప్పర్లు ట్రాక్టర్లు, లారీల ద్వారా రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లోలపు రజిని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ జిల్లా నాయకుల న్యావనంది గోపాల్, మాజీ ఎంపిటిసి కిషోర్, బిజెపి నాయకులు పోచయ్య, పోశెట్టి, సాయిబాబా, రవి, సాయి గౌడ్, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు కార్యక్రమాలు పారిశుద్ధ కార్మికుల సన్మానంతో ముగిశాయని మండల సూపర్డెంట్ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రెంజల్ మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి, మండల కేంద్రంలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు పూలమాల శాలలతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈనెల ఏడవ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామాలలో ప్రతిరోజు పారిశుద్ధ వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. 15వ తేదీన గ్రామపంచాయతీలో వారం రోజులపాటు సేవలందించినటువంటి పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేపట్టారు. అనంతరం కార్యదర్శిల ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ కుమార్, పాముల సాయిలు, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్రావు, శ్రీకాంత్ శివ కృష్ణ, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి



బాల్కొండ, ప్రజా జ్యోతి బాల్కొండ మండలంలోని బోదేపల్లి గ్రామంలో పీఎం కిసాన్ ఈ కేవైసీ మరియు ఆధార్ సీడింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1. పీఎం కిసాన్ ద్వారా నగదు పొందుతున్న రైతులు ఈ కేవైసీ అనగా ఆధార్ నంబర్ మరియు మొబైల్ నెంబర్ను లింక్ చేసుకోవాలి. లింకు చేసుకోవడానికి రైతు తన మొబైల్ లో లేదా ఏఈఓ దగ్గర లేదా దగ్గరలోని మీ సేవలో పూర్తిచేసుకోనవచ్చు. 2. అలాగే ఆధార్ సీడింగ్ అనగా బ్యాంకు ఖాతా మరియు ఆధార్ నంబర్ను లింకు చేసుకోవాలి ఇందుకు గాను సంబంధిత బ్యాంకు లేదా పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారుల వద్ద సంబంధిత పత్రాలు తీసుకొని వెళ్లి లింకు చేసుకోవాలి. 3. బాల్కొండ మండలంలో ఇంకా 43 మంది ఈ కేవైసీ మరియు 58 మంది ఆధార్ సీడింగ్ చేసుకోవాల్సిన వారు ఉన్నారు. వీరు సంబంధిత పత్రాలతో ఈ కేవైసీ మరియు ఆధార్ సీడింగ్ పూర్తి చేసుకున్నట్లయితే వచ్చే విడత నుండి పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలో జమ అవుతాయి. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిహారిక, బిపిఎం సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డులతో సత్తా చాటిన శాంభవి విద్యార్థులు





బాల్కొండ, ప్రజా జ్యోతి బాల్కొండ మండల కేంద్రంలోని శాంభవి ఉన్నత పాఠశాల విద్యార్థిని అభిజ్ఞ రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ మధుసూదన్ రాజు తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్సు ఆవిష్కృత పోటీల్లో బాల్ పెన్ లో సిరాను నింపే పరికరాన్ని అభిజ్ఞ తయారు చేసినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర స్థాయిలో అవార్డుతో పాటు పదివేల నగదు బహుమానంగా పొందినట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన అభిజ్ఞ తో పాటు తనీష్, సంయుక్త జిల్లా స్థాయిలో అవార్డులు పొందారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బొట్ల మధుసూదన్ రాజ్, పాఠశాల కరస్పాండెంట్ రవిన్ ప్రసాద్ బోట్ల, ఉపాధ్యాయులు కృష్ణ దాస్, సౌమ్య, మనోజ్ఞ, వారిని అభినందించారు.

## బిచ్కుంద ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



బిచ్కుంద ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నూతన ఎస్సైగా విధుల్లో చేరిన మోహన్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరం కలిసిమెలిసి పనిచేద్దామని సూచించగా పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్ , సీనియర్ నాయకులు కమల్ కిషోర్, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ పాషా సెట్ , అవర్ సురేష్ (ఎంపిటిసి), శెట్కర్ రాజు సెట్ , నౌష నాయక్, సహిల్ శెట్కర్ మరియు ఇతర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15) కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట్ హైస్కూల్లో గురువారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా 10 వ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి ఇర్షాద్, కుమ్మరి శంకర్, సున్నపు మహేష్, పశుపతి, సాయిలు, పాఠశాల సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలోని పుకార్లు నమ్మవద్దు




కామారెడ్డి జిల్లా మాచారెడ్డి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 15. మండలంలోని కిడ్నాప్ ముఠాల గురించి సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారు కిడ్నాపర్లు కావచ్చని వారిపై భౌతిక దాడులు చేస్తున్నారు. కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు అనుమానస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అంతేకానీ వారిని కట్టేసి కొట్టడం లాంటి భౌతిక దాడులకు పాల్పడరాదు. గ్రామాలలో ఎటువంటి కిడ్నాప్ ముఠాలు సంచరించడం లేదు. ఎక్కడో జరిగిన సంఘటనను వాట్సాప్ ఫేస్బుక్ ద్వారా పక్క గ్రామాలలో జరిగినట్టు వైరల్ చేస్తున్నారు ఇటువంటి పుకార్లను ఎట్టి పరిస్థితిలో నమ్మవద్దు. పిల్లల తల్లిదండ్రులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు. పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారు. గ్రామాల్లో ఇప్పటికే పోలీసులు అవగాహన కార్యక్రమలను ఏర్పాటు చేస్తున్నాం. **"గమనిక" : కొత్త వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.**

## బీఆర్‌యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అజీజ్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15. కామారెడ్డి జిల్లాలో క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ హాలో షబ్బీర్ అలీ జన్మదిన శుభ సందర్భంగా సోమారంపేట్ గ్రామనికి చెందిన కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు మాచారెడ్డి మండల బీ.ఆర్.యస్ పార్టీ యూత్ అధ్యక్షులు షేక్ అజీజ్ బీ.ఆర్.యస్ పార్టీని విడి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సినియర్ నాయకులు నాయిం మరియు కామారెడ్డి జిల్లా పార్టీ యూత్ అధ్యక్షులు ఇలియస్ వారి ఇరువురు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం షేక్ అజీజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ కోసం రాబోయే రోజులలో ఎంపీ ఎలక్షన్లో గెలుపు కోసం తనవంతు కష్టపడి పని చేస్తానని చెప్పడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి బి ఆర్ ఎస్ వి పట్టణ ఉపాధ్యక్షులు ఎండి అశ్వక్ మరియు నెమలిగుట్టి తండా గ్రామ యూత్ అధ్యక్షులు చిట్టవేని బాబు చేరడం 10 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..

## రాజంపేట్ పరధిలో గల నర్సరీలను పరిశీలించిన పీడీ పద్మజ రాణి

రాజంపేట్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):- నర్సరీల ఆకస్మిక తనిఖీలో భాగంగా గురువారం రాజంపేట గ్రామపంచాయతీ నర్సరీ, పొందుర్తి ,శివాయపల్లి నర్సరీలను పీడీ పద్మజ రాణి పరిశీలించడం జరిగింది. పిడి పద్మజ రాణి ఆకస్మతిమిక తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. నర్సరీలో 100 శాతం మొక్కలు బ్రతికే విధంగా చూడాలని, సమయానికి నీళ్లు పట్టాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దీంతోపాటు ఔషధ మొక్కలను మరియు పూలమొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వామన్ రావు, అధికారులు, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.



## రసాభాసాగ గ్రామసభ



బిచ్కుంద ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ లో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామ ప్రజలు తమ కష్టాలను ఏమాత్రం కూడా గ్రామపంచాయతీ పట్టించుకోవడంలేదని బహిరంగంగానే అధికారులను నిలదీశారు. 14, 15 వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేసే పనిలో తూతూ మంత్రంగానే పనులు చేసి బిల్లులు చెల్లింపు చేశారని ఎక్కడ ఉండాల్సిన మురికి అక్కడే ఉందని మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ పాషా సెట్ అధికారులను నిలదీశారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులను చక్కదిద్దాల్సిన అధికారులే తప్పుదోవని పట్టిస్తే సరిదిద్దాల్సింది ఎవరని అధికారులు ఆయన బహిరంగంగానే నిలదీశారు. అనంతరం అధికారులు పనులను తిరిగి చేపడుతాం అని తెలియజేయడంతో సభా సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బట్టాడ్ కమల్ కిషోర్, ఎంపిటిసి అవార్ సురేష్, కాంగ్రెస్ నాయకులు కోంద్ర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట్‌లో ప్రజా సమస్యల పిర్యాదు పెట్టె ప్రారంభం

### - పిర్యాదు పెట్టేలాతోనే సమస్యలు పరిష్కారం



కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండల కేంద్రంలో ప్రజా సమస్యల పిర్యాదు పెట్టెను గురువారం బిజెపి మండల అధ్యక్షులు గంగారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ పిట్ల శీను ఆధ్వర్యంలో రాజంపేట టౌన్ అధ్యక్షులు గుర్రాల రాము ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఆ సమస్యలపై లేఖ రాసి పేరు ఫోన్ నెంబర్ రాసి ఆ ఫిర్యాదుల పెట్టెలో వేసినట్లయితే ఆ లేఖను ఎమ్మెల్యే పరిశీలించి సమస్యను పరిష్కారం చేస్తామని, మీకు ఎలాంటి న్యాయ పరమైన సమస్య ఉన్నా దైరంగా మీ సమస్య లేఖ పై రాసి పిర్యాదుల పెట్టేలే వెయ్యగలరు. అది న్యాయమైనదే అయితే కచ్చితంగా ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి అధికారులతో మాట్లాడి మీ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తారని మండల బిజెపి అధ్యక్షులు గంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పందుల స్వామి, మనోహర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, కమ్మరి నాగరాజు, సాధుల ప్రవీణ్, కొప్పుల నర్సింలు, గజ్జల రాజు, సుమన్ సతీష్, సందీప్, వేణు, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



రుద్రూర్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) : గిరిజన బిడ్డల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 282 వ జయంతి వేడుకలను గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ నగర్ గ్రామంలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 16 కబడ్డీ పోటీలకు కృష్ణవేణి పాఠశాల విద్యార్థి ఎంపిక




బాల్కొండ ప్రజా జ్యోతి బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థి సిహెచ్.రాజు 9వ తరగతి విద్యార్థి ఈ నెల 7 తేదీన ముప్కాల్ గ్రామంలో జరిగిన అండర్ 16 సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ తెలిపారు. ఈ నెల 16,17, 18 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో నల్గొండ జిల్లా సూర్యపేట లో జరిగే పోటీలలో పాల్గొంటున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఆ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్లు కే. భానుచందర్, ఈ. లక్ష్మణ్, పాఠశాల ప్రిన్సిపల్ విజయకర్తన్, పి ఈ టి లు కే. గణేష్, డీ. శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## కందకుర్తిలో సానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీటీసీ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ వారోత్సవాలలో జరుగుతున్నటువంటి పనులను ఎంపీటీసీ అసద్ బేగ్ పరిశీలించారు. గురువారం గ్రామంలో పలువార్డులలో చేపట్టినటువంటి మురికి కాలువల పరిశుభ్రత, పాఠశాలలో పరిశుభ్రత, ఇతర వాటి పనులను ఆయన పరిశీలించారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలపై పంచాయతీ కార్యదర్శికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సాజిద్ బేగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడు ఖాళీ టిప్పర్ల స్వాధీనం



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్నారని టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని దాడులు నిర్వహించడంతో అక్కడ ఖాళీ టిప్పర్లు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మూడు ఖాళీ ఇసుక టిప్పర్లను రెంజల్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## మౌలాలి తాండలో సేవాలాల్ జయంతి వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 : శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రెంజల్ మండలంలోని మౌలాలి తండాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఆలయం వద్ద ఉదయం నుండి పూజా కార్యక్రమాలను, బోగు బండారిని నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జీవితాంతం దేశ ప్రజల కోసం, బంజరుల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ సునీత బాబు నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

* అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం ఏర్పాటు
* రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సి. దామోదర రాజనర్సింహ



**మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :** టీజింగ్ కు గురైన మహిళలు, అమ్మాయిలు, పిల్లలు లైంగిక వేధింపులకు గురైన అమ్మాయిలకు, మహిళలకు, అత్తింటి వారి ఆగడాల బారిన పడిన మహిళలు,గృహహింస కు గురైన మహిళల కోసం భరోసా కేంద్రం లో మహిళలకు రక్షణ కోసం, రాత్రి నిద్రించేందుకు వసతి కోసం, కౌన్సిలింగ్ కోసం ,న్యాయ సహాయం కోసం,అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించడం కోసం ఆధునిక హంగులతో నూతన భవనాన్ని , పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి సి. దామోదర రాజనర్సింహ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక ఏం. ఎల్. ఎ . డా . రోహిత్ రావు, తో కలిసి 2 కోట్ల రూపాయలతో నిర్మించిన జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని, షీ టీమ్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్లాండ్ ఫార్మ సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో అధునాతన భరోసా కేంద్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని , వారికి సుమారు 27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు.కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం చేయలన్నారు. చివరగా జడ్జ్మెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.

**మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు**

భరోసా కేంద్రం లో శారీరకంగా, మానసికంగా, లైంగికంగా సమాజంలో వేధింపులకు గురైన, అత్యాచారాలకు గురైనా బాధితులకు తక్షణం అండగా నిలిచేందుకు, పోక్సో కేసులలో మహిళలకు, పిల్లలకు స్వాంతన చేకూర్చడానికి కౌన్సిలింగ్, రిహబిలేషన్ సెంటర్ గా ఈ భరోసా కేంద్రం ద్వారా పోలీసులు , మానసిక కౌన్సిలింగ్ నిపుణులు ద్వారా బాధిత మహిళలకు, పిల్లలకు అండగా నిలిచేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు.

బాధిత మహిళలకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రాలు లేని జిల్లాల్లో త్వరలో ఏర్పాటు చేస్తాం అన్నారు. భరోసా కేంద్రంలో మంత్రి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డి ఐ జి రెమా రాజేశ్వరీ , జిల్లా ఎస్ పి డా . బాలస్వామి , డి ఎం & హెచ్ ఓ చందు నాయక్ ,జిల్లా సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ ,స్థానిక , మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్,గ్లాండ్ ఫార్మ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జిగా మూల్గి మల్లికార్జున్



**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )** యువజన కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా మూల్గి మల్లికార్జున్ రాబోయే పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ముల్గీ మల్లికార్జున్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టపెట్టినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు.ఈ అవకాశం ఇచ్చిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ కి రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి కి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభి, దివేది, కి నేషనల్ కోఆర్డినేటర్ మహేష్, దేశముఖ్, కి పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, కి మాజీ మంత్రివర్యులు డాక్టర్ జె గీత రెడ్డి, మాజీ మంత్రి వర్యులు అసెంబ్లీ చీఫ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కోఆర్డినేటర్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి కి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మర్తి గోపి, నల్ల ప్రతాప్ రెడ్డి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలుపు తున్నాను అని అన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట లో నివాసం ఉంటున్న మండల పరిధిలోని మూసాపేట గ్రామానికి చెందిన గజవాడ శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధ వారం రాత్రి చోటుచేసుకుంది. బుధవారం రాత్రి 11 గంటల ప్రాం తంలో గుండెపోటు రాగా పెద్ద శంకరంపేట ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి సంగారెడ్డి లోని బాలాజీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శేఖర్ మృతి పట్ల ట్ల పెద్ద శంకరంపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు తమ సానుభూతిని తెలుపుతూ శేఖర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటామని తెలిపారు. మండల కేంద్రంలో బెజవా డ శేఖర్ అంత్రక్రియలు ఘనంగా నిర్వహించారు శేఖర్ మృతితో మూసాపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండల పరిధిలో మల్కాపూర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. డీఈవోగా జి యాదగిరి, ఎంఈఓ ఏ అజయ్ కుమార్ ,హెచ్ఎం గా రాంప్రసాద్, వ్యవహరించారు.. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎన్ ప్రసూన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణతో కూడిన విద్యా జీవితాన్ని ముందుకు తీసుకుపోతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్, పాండురంగం విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ షెట్కార్

**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురేష్ షెట్కార్ పేరు ఖరారు అయినట్లు గురువారం ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు. స్థానిక ఆయన నివాసంలో మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ షెట్కార్ గా నియమితులు అయ్యారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని హనుమంతరావు అన్నారు.



## రైతులపై ఉక్కుపాదం మోపుతున్న మోడి,అమీత్ షాలు

**కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ పై మొట్టమొదటి సంతకం**

**రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**ఖరీఫ్ సీజన్ నుంచి రైతు భరోసా క్రింద ఏకరానికి 7500**

**కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి**



**మెదక్ ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్రలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ సిఫారసుపై మొట్టమొదటి సంతకం చేస్తామని రాహుల్ గాంధీ తెల్పడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతులపై కన్నెర చేయడమే కాకుండా రైతులను చిత్రహింసలు పెడుతూ, రైతుల ఉసురుపోసుకుంటున్న నరేంద్రమోడి, అమిత్ షా లు గంగలో కొట్టుకుపోతారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పదేండ్లుగా రైతులకు కనీసం మద్ధతు ధరను ప్రకటించడమే కాకుండా 2014 సంవత్సరం నుండి మద్ధతు ధర 2203 లు చెల్లించడంతో రైతులు 800 రూపాయలు ప్రతి సీజన్ కు నష్టపోతున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చిన్న సన్నకార రైతులను పట్టించుకోవడం విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అలాగే ఆనాటి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, బిజేపి పార్టీతో రహస్య ఒప్పందాలు చేసుకోని రైతులను నట్టేట ముంచిన ఘనత ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు దక్కిందని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతి క్వింటాలుకు కాంగ్రెస్ పార్టీ 500 రూపాయలు బోనస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పామని ఆయన గుర్తు చేశారు. కనీస మద్ధతు ధరకు చట్టభద్రత కల్పించాలని హర్యాన రైతులపై దాదాపు 200 కిమీ. ల లోపు అడ్డుగా గోడలు కట్టడం, రైతుల మీదికి టియర్ గ్యాస్ ప్రయోగించడం, బాష్పవాయును విసరడం, రైతులపై బిజెపి ప్రభుత్వం కన్నెర చేసి రైతులను పొట్టన పెట్టుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినట్టు మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే స్వామినాథన్ కమిటీ పై మొట్టమొదటి సంతకం చేస్తామని చెప్పడం సంతోషకరం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు తినిపించుకోని సంబురాలు చేసుకున్నారు. అలాగే రైతులపై జరిపిన దాడులకు నిరసనగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్ లో కిసాన్ సెల్ పాల్గొంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపిపి చందనా ప్రశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మెదక్ మండల అధ్యక్షులు శంకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, బొజ్జ పవన్, దాయర రవి, శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి, అక్బర్, సూఫి లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



**ఝరాసంగం, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క 285 వ జయంతిని ఝరాసంగం మండలంలో అన్ని తండాలు కలసి అంగరంగ వైభవంగా ఉత్సవంగా డిజె సౌండ్ తో చిత్రపటా ర్యాలీని నిర్వహించారు ఎంపీపీ మరియు ఎంఆర్ఓ గారిని కలసి మండల స్థాయిలో బంజారా భవన్ నిర్మించాలని వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పగిడీ పట్టు వస్త్రాల పూజ నిర్వహించారు. గిరిజనవాసుల అందరి ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారు సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయంలో గిరిజనులు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో చిల్లేపల్లీ తండా నుండి సుధాకర్ జాదవ్ ప్రేమ్ సింగ్ శివాజీ రాథోడ్ మరియు వనం పల్లీ తండా నుండి సుభాష్ బానోత్ అఖిల్ రాథోడ్ గణేష్ వినోద్ లు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో బంజారా భవన్ నిర్మించాలని వినతి



**ఝరాసంగం, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ యొక్క 285వ జయంతిని ఝరాసంగం మండలంలో వివిధ తండాలు కలసి అంగరంగ వైభవంగా ఉత్సవంగా ర్యాలీని నిర్వహించారు. ఎంపీపీ మరియు ఎంఆర్ఓని కలసి మండల స్థాయిలో బంజారా భవన్ నిర్మించాలని వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పగిడీ పట్టు వస్త్రాల పూజ నిర్వహించారు. గిరిజనవాసుల అందరి ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయంలో గిరిజనులు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లేపల్లీ తండా సుధాకర్ జాదవ్, ప్రేమ్ సింగ్, శివాజీ రాథోడ్, వనం పల్లీ తండా సుభాష్, బానోత్, అఖిల్ రాథోడ్, గణేష్, వినోద్ లు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటం తో భారీగా ర్యాలీ నిర్వహించారు అనంతరం కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ఎంపిటీసీ సునీత కిషన్, నాయక్ బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్ బంజారా ఎంప్లాయిస్ సిడబ్ల్యుసి శంకర్ నాయక్, ఏడి దశరథ్ నాయక్ ,సీఐ సామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ ధన్సింగ్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్ యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, తాసిల్దార్ ఆంజనేయులు ,ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ తారాబాయి, ఎంపీ ఓ కరిముల్లా మాజీ సి డి సి చైర్మన్ దుర్గారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రామా గౌడ్ శివాంజనేయులు వివిధ గ్రామాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడవాలి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రంలోని ఎం.పీ.డీ.వో కార్యాలయ ఆవరణలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బంజారా సేవాలాల్ సంఘం ప్రతినిధి రమేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 3500 పైచిలుకు గోసంతిని పెంచి గోవు ద్వారా దేశమనుగడ ఉంటుందని. గోవును తల్లిగా భావించి సేవాలాల్ మహారాజ్ బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితకాలంలో ఒక్క గోవును కూడా కసాయి వానికి అమ్మకుండా పెంచి అందరికీ మంచి సందేశాన్ని పంపిన ఆదర్శ ప్రాయుడని అన్నారు. అలాగే ప్రభుత్వాలు బంజారా గిరిజనులకు వివక్ష చూపుతున్నాయని శంకరంపేట మండలంలో 13 తండాలు ఉండగా సేవాలాల్ జయంతి జరుపుకోవడానికి కనీసం ఒక కమ్యూనిటీ హాల్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు . కనీసం ఈ ప్రభుత్వమైనా పెద్ద శంకరంపేట కేంద్రంలో బంజారా కమ్యూనిటీ హాల్ ను మం జూరు చేయాలని బంజారా జనాభాలో ఎక్కువ మంది నిరుపేదలే ఉంటారు కాబట్టి అందరికీ ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ. జంగం శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్ . దేవేందర్.కళ్ళలి పెరుమాళ్ గౌడ్ . ఎం.పి. డి.ఓ.రఫిక్ హునిస. ఎం ఆర్.ఓ. గ్రేసి బాయ్.ఎంపీటీసీ రాజు , విఠల్, గోపాల్, రమేష్, సుభాష్, గోపాల్. ప్రవీణ్. సర్దార్. అధిక సంఖ్యలో తండా ప్రజలు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం యువతకు ఆదర్శప్రాయం

**శివంపేట ప్రజాజ్యోతి:** సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం యువతకు ఆదర్శప్రాయమని,వారి సహనాన్ని పట్టుదలని గిరిజనుల కోసం చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, అదే శ్రమ పట్టుదల కృషి జీవితంలో చూపించి ఉన్నత స్థాయికి దిగాలని వారు ఆశాలకు అనుగుణంగా సేవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే సునీతలక్ష్మిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,జెడ్పిటిసి మహేష్ గుప్తా అన్నారు, గురువారం సంత సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు శివంపేట మండల కేంద్రంలో గిరిజన సోదరులు ఘనంగా నిర్వహించారు,ముఖ్య అతిథిగాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి,మదన్ రెడ్డి,జడ్పిటిసి మహేష్ గుప్తా,ముఖ్య నాయకులకు బంజారా సంప్రదాయ అలంకరణతో ముస్తాబు చేసి బంజారా సోదరులు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు,ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ నెంబర్ మన్సూర్,మండల అధ్యక్షుడు రమణ గౌడ్,చంద్ర గౌడ్,సింగేపల్లి గోపి,రవి నాయక్,మహేందర్ రెడ్డి,మండల కో ఆప్షన్ లాయక్,రవి నాయక్,లతోపాటు గిరిజన సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు,



## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**శివంపేట ప్రజాజ్యోతి:** గిరిజన సోదరుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలు శంకర్ తండావాసులు ఘనంగా నిర్వహించుకున్నారు,

సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని సేవాగఢ్లో జన్మించారని చెబుతారు.ఆధ్యాత్మిక గురువు పేరుగాంచిన సంత్ సేవాలాల్ గిరిజన సోదరుల గుండెల్లో దైవమై నిలిచారు,సంఘసంస్కర్త. నిజాం,మైసూరు పాలకుల దారుణాలకు వ్యతిరేకంగా బంజారాల హక్కుల కోసం సంత్ సేవాలాల్ వీరోచితంగా పోరాడారు. ఆంగ్లేయులు,ముస్లిం ల ప్రలోభాలు, ఇన్ఫ్లుయెన్స్‌లకు లొంగకుండా బంజారాలు మతం మారకుండా ఎంతో కృషి చేశారని చెబుతారు. లిపి లేని బంజారాల భాషకు ఒక రీతిని తీసుకువచ్చింది కూడా సేవాలాలే అని పేర్కొంటారు,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా మండ ల కేంద్రం శంకర్ తండా ( బిమ్లా తండ గ్రామపంచాయతీ ) శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యులు,తండా పెద్దలు ఆధ్వర్యంలో ర్యాలీ మరియు భోగ్ బండార్ (అన్నదానం )కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ సేవాలాల్ జగదంబ ఆల య కమిటీ అధ్యక్షుడు మాలోత్ బాలు నాయక్,ఉపాధ్యక్షుడు జైల్ సింగ్ నాయక్,జాయింట్ సెక్రటరీ దశరథ్ నాయక్,సెక్రటరీ రవి నాయక్, ట్రేజరర్ విఠల్ నాయక్,సభ్యులు వసంత్ రావు,హిరా నాయక్, తార్యా నాయక్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు,శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ నాయక్, భక్యా,కుణ్యా,సాల్యా నా యక్ ,రాములు నాయక్,దిప్లా నాయక్,మంజ నాయక్,వెంకటేష్ నాయక్,దేవి సింగ్,శంకర్



నాయక్, బాలు నా యక్,రా జు నాయక్,జగన్ నాయక్,భాస్కర్ నాయక్,భాస్కర్ నాయక్,జగన్ నాయక్,రాములు నాయక్,హనుమ, సుధాకర్,సురేందర్,రాజు నాయక్ రాంజీ నాయక్,సక్రు నాయక్, వెంకటేష్,వినేష్ నాయక్,ఫుల్ సింగ్ నాయక్,తండా పెద్దలు,యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

–పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 15: (ప్రజా జ్యోతి)

బంజారాల ఆరాధ్యదైవం, ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి పరిగి పట్టణములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల



మహేష్ రెడ్డి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి సేవలను కొనియాడుతూ, గిరిజన బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏయంసి చైర్మన్ సురేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ మీర్ తాహిర్ అలి, జాక్ రవికుమార్, వెంకటేష్, నాగేశ్వర్, మాదారం సర్పంచ్ రాములు, సంతోష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక కమిషనర్ శ్రీనివాసన్ కు వీడ్కోలు

నూతన కమిషనర్ వెంకటయ్య కు స్వాగతం

పరిగి, ఫిబ్రవరి 15: (ప్రజా జ్యోతి)

పరిగి పురపాలక ప్రస్తుత కమిషనర్ శ్రీనివాసన్ కు వీడ్కోలు అదేవిధంగా నూతన కమిషనర్ వెంకటయ్య కు స్వాగతం పలుకుతూ పూలమాలు,



శాలువులతో పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం 6 నెలల పాటు సేవలందించిన శ్రీనివాసన్ అందరిని కలుపుకొని తన పనులు తాను చేసుకుంటూ ఇతరులను ఇబ్బంది పెట్టకుండా సేవలందించారని కొనియాడుతూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా నూతన కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకటయ్య కు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎదిరే కృష్ణ, నాగేశ్వర్, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, తంగడపల్లి వెంకటేష్, రవికుమార్, మీర్ తాహేర్ అలీ, మల్లేష్ యాదవ్, పురపాలక మేనేజర్ సంపత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, అటెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్

పరిగి, ఫిబ్రవరి 15: (ప్రజా జ్యోతి)

పరిగి పోలిస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ లకు పరిగి సిఐ శ్రీనివాస్



గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు. వారికి ముందుస్తుగా సమాజంలో ఏలా వుండాలి ఏలా ప్రవర్తించాలని, అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలని శాంతి భద్రతల దృష్ట్యా భాద్యత వ్నెలుగాలని సూచించడం జరిగిందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## జోయి హాస్పిటల్స్ ఫ్యామిలీ ఓపీడీ కార్డు ఆవిష్కరణ

రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ కన్సల్టేషన్స్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి15 (ప్రజాజ్యోతి):

రోగులకు విశేష ప్రయోజనాలు అందించాలన్న ఉద్దేశంతో జోయి హాస్పిటల్స్ ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ ఓపీడీ కార్డును రవి రాజ్,సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్,అమీర్‌పేట్ లోని జోయి హాస్పిటల్స్ లో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ




రోగులకు విస్తృత ప్రయోజనాలు అందించే ఈ కార్డు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ సంజయ్ తపాడియా మాట్లాడుతూ ఈ ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ కేవలం రూ.500తో ఆరు ఔట్ పేషెంట్ డాక్టర్ కన్సల్టేషన్స్ అందజేస్తుందన్నారు.ఈ ఆరు ఫిజికల్ కన్సల్టేషన్లు అమీర్‌పేటలోని జోయి హాస్పిటల్స్‌లో ఇంటర్నల్ మెడిసిన్, గైనకాలజీ, అబ్‌స్టెట్రిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఫిజియోథెరపీలో ఒక వ్యక్తి లేదా ఆరుగురు సభ్యులతో కూడిన ఫ్యామిలీ పొందవచ్చున్నారు.ఈ కార్డ్ అమీర్‌పేట ఆసుపత్రిలో కొనుగోలు తేదీ నుంచి 120 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. జోయి హాస్పిటల్స్ సోమాజిగూడ,అమీర్‌పేట్, అత్తాపూర్‌లో అత్యాధునిక ఆసుపత్రులను కలిగి ఉందని చెప్పారు.రోగి కేంద్రీకృత సంరక్షణలో హైదరాబాద్‌లోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో ఒకటన్నారు.ఈ సందర్భంగా జోయి హాస్పిటల్స్ సీఎంవో ప్రియదర్శి సహగల్ మాట్లాడుతూ జోయ్ హాస్పిటల్స్‌లో రోగుల శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఫ్యామిలీ ఓపీడీ కార్డ్ ఇందులో ఒక భాగమన్నారు. ఈ కార్డ్ ద్వారా కన్సల్టేషన్ ఖర్చుకు ఇబ్బంది పడకుండా అత్యుత్తమ నిపుణులతో యాక్సెస్‌ను పొందవచ్చున్నారు. తరచూ డాక్టర్ కన్సల్టేషన్ అవసరమయ్యే వ్యక్తులకు,కుటుంబాలకు ఇది ఒక వరమని చెప్పొచ్చున్నారు. మధుమేహం,హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులతో బాధపడే వారికి, క్రమం తప్పకుండా వైద్యుల వద్దకు వచ్చే వారికి ఈ కార్డు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘసంస్కర్త,ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు,బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు

– సెలవు దినంగా ప్రకటించాలి..!

– వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,

ధారూర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

భారతదేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన లంబాడీలు బంజారాలు సుగాలీలు,గోర్ భాయ్ అని పిలువబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా ఏటా సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మండల పరిధిలోని మైలారం మందాలి తాండా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ..... బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 285వ జయంతి,సంత్ సేవాలాల్ మహారాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని.ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారు.జయంతి రోజున సెలవు దినంగా ప్రకటన చేయాలని అన్నారు.గిరిజనులకు దశ–దిశను చూపి,హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియ జేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులుచెబుతారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు.దీంతో శ్రీ సంత్‌సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని భారదేశ చరిత్రలో 18వ శతాబ్దం ఎంతో క్లిష్టమైనది.గొప్ప గొప్ప రాజులు అంతరించారు.మరఠాలు శక్తివంతులవుతున్నారు.మరోవైపు బ్రిటిష్ వారు (ఈస్ట్ ఇండియా కంపెనీ)భారత్ ను తమ అధీనంలోకి తీసుకువచ్చే పని మొదలుపెట్టారు. మిషనరీలు క్రైస్తవ మతప్రచారం ముమ్మరం చేశారు.ఈ మూడు శక్తులపోరాటం నడుస్తున్నది. అలాంటి పరిస్థితుల్లో సేవాలాల్ మహారాజ్‌అవతరించారు.క్రైస్తవీకరణ సాగుతున్న సమయంలో బంజారాలలో హిందూ చైతన్యాన్ని పెంపొందించారు.భక్తి యుగంలో జన్మించిన మహాత్ములలాగా భక్తిని ప్రేరేపించారు.భక్తి ఆయుధంగా సంస్కరణ చేశారు.సమాజాన్ని సంఘటితం చేశారు.1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు.జగదాంబ మాతనే తనమార్గదర్శకురాలిగా,గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు.సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి.బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారు.సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు.అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగానిలిచారు.సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి,జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడు.తన జాతి వారిని బ్రిటిష్ వారినుంచి,ముస్లిం వారి నుంచి కాపాడిన ఘనుడు.అందుకే బంజారా జాతి ఆయన



జయంతిని జరుపుకుంటున్నారు.ఆ క్రమంలో బ్రిటిష్,ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది.ఈ క్రమంలోనే బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్‌అవతరించారని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది. సేవాలాల్ మహారాజ్,దండి మేరామయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను కూడా జరుపుకొంటారు.అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ గఢ్ ఉంది.సేవాలాల్ శివ పూజారుడు. ఆయన తండ్రి,తాతలు తెగ పెద్దలు.తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేస్తారు.సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉ ద్యమాలలో ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉ న్నాయి.సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్‌లోని దాదాపు 11 కోట్ల బంజారా లకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు.బంజారాలు రాజపుత్రుల్లాంటి వారని చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నారంటే%ా%వారెంత దృఢకాయులో అర్థం అవుతుంది.లంబాడీలు, బంజారాలు,సుగాలీలు,గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం.దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని,సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని,నవాబులు వారి ధైర్యసాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతోంది.బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని,సహాయ గుణం విరివిగా కలవారని,ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుందనితరతరాలుగా జాతి వివక్షకు గురవుతూఆర్థిక,సామాజిక,రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.బంజారాల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ తన లాదేనియా బృందంతో కలిసి దేశవ్యాప్తంగా పర్యటించాడు.అడవుల్లో నివసిస్తున్నప్రజలు,సంచార తెగలకు సేవ చేయడానికి సంత్ సేవాలాల్ మహారాజ్ కృషి చేశారని ఆయుర్వేదం,ప్రకృతి వైద్యంలో అసాధారణ జ్ఞానం, అద్భుతమైన నైపుణ్యం,ఆధ్యాత్మిక కలిగి ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజన ప్రజల్లో ప్రబలంగా ఉన్న అపోహలు,మూఢనమ్మకాలను పారద్రోలి గిరిజనుల జీవన విధానంలో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన కృషితో వివిధ పేర్లతో దేశవ్యాప్తంగా స్థిరపడిన బంజారాలు సంచార జీవనశైలిని శాశ్వతంగా విడిచిపెట్టి తాండాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు.గోర్ బంజారాల్లో ఉండే దురలవాట్లను దూరం చేయడానికి సంఘ సంస్కర్తగా సేవాలాల్ జన్మించారని అదృశ్యవాణి వినిపించిందట.ఆ క్రమంలోనే గోర్‌బంజారా కుటుంబాలు తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని అక్కడి నుంచి రాయచూర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకున్నాయి. గోర్‌బంజారాల సంఘ సంస్కర్త సేవాలాల్ ధైర్యసాహసాలను,ఆధ్యాత్మిక శక్తిని తెలుసుకున్న హైదరాబాద్ నిజాం నవాబు ఆయన శక్తిని పరీక్షించడానికి విషతుల్యమైన తినుబండారాలను పంపారు.ఈ విషయాన్ని అమ్మవారి అనుగ్రహంతో తెలుసుకున్న సేవాలాల్ మహరాజ్ తన స్పర్శతో విషహారాన్ని అమృతహారంగా మార్చి ఆరగించారు.సేవాలాల్‌తోపాటు ఆ ఆహారం తిన్న బంజారాలకు ఎలాంటి హాని కలగకపోవడంతో ఆయన శక్తిని తెలుసుకున్న నిజాం నవాబు హైదరాబాద్‌లోని మహరాజ్‌గంజ్, బంజారాహిల్స్ ప్రాంతాలను బహుమానంగా ఇచ్చారని లంబాడి పెద్దలు చెబుతారు. సేవాలాల్ మహారాజ్ పొహరాఘడ్ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పచుకొని బంజారాలను సంస్కరించే బోధనలు కొనసాగించారు.లంబాడీలు,బంజారాలుసుగాలీలు,గోర్ భాయ్ అని పిలువబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా గుర్తింపు పొందారనికర్ణాటక,తమిళనాడు,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన బంజారాలు సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆరాధిస్తారన్నారు.ఫిబ్రవరి నెలలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా పెద్దఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మహారాష్ట్రలోని వాషిం జిల్లా మనోరా తాలూకా పొహ్రదేవిలో సంత్ సేవాలాల్ మహారాజ్ సమాధి ఉంది.దీనిని బంజారా కాశీగా వ్యవహరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రుద్రారం వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,పార్టీ సీనియర్ నాయకులు మున్నూర్ సోమారం కన్నే బిచ్చయ్య,పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

గిరిజన సోదరులు నా కుటుంబ సభ్యులే

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

బషీరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గురువారం రోజు బషీరాబాద్ మండల కేంద్రము లో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ లో 2 కోట్ల విలువ తో బంజార భవన్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని వచ్చే సంవత్సరం మనందరం నూతన భవన్ లో సేవాలాల్ జయంతి వేడుకలు జరుపుకుందమని అన్నారు. అలాగే నేటి యువత సంత్ సేవలాల్ ను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని అన్నారు.వచ్చే సంవత్సరం నుంచి సేవలాల్ జయంతి కి ప్రభుత్వం జిల్లా కు ఇప్పుడు ఇచ్చే పది లక్షల రూపాయలు కాకుండా అదనంగా 40 లక్షలు మంజూరు చేసే విధంగా ముఖ్యమంత్రి మాట ఇవ్వడం జరిగింది కాబట్టి బంజారా సోదరుల తరుపున ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మా చుట్టుపక్కల ఉన్న ప్రాంతంలో బంజారా సోదరులు ఉన్నారని సోదర భావంతో ఉ ంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి ధారాసింగ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతి బాయ్ రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్, సత్యనారాయణ రెడ్డి, రోహిత్ మహారాజ్, తాసిల్దార్ వెంకటేశం వివిధ శాఖ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలల్ నరసింహులు గౌడ్,



మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, నరేష్ చౌహాన్, దన్ సింగ్, పవన్ ఠాకూర్, సిద్ధు, చందర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల నుండి వచ్చిన బంజారా నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహరాజ్ హిందువులందరికీ ఆదర్శం

ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

హాజరైన మాజీ సర్పంచ్ లు అంబటి ప్రభాకర్, రవి నాయక్,రాందాస్ నాయక్

మల్లాపూర్ గుడితండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

అన్నదాన కార్యక్రమం చేసిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు

కొత్తూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

సేవాలాల్ మహారాజ్ ప్రతి హిందువుకు ఆదర్శమని ఎంపీపీ



పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొనియాడారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలోని గుడి తండాలో పూజారి పాండు నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,రవి నాయక్, రాందాస్ నాయక్ హాజరై సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..కోట్లాది గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని.. ఆయన తెలుగు గడ్డ మీద జన్మించడం గర్వకారణమని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. సంచార జాతులను ఏకతాటిపైకి తెచ్చారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉ పసర్పంచ్ లు దశరత్ నాయక్,దయ్యాల మల్లేష్,వడ్డె శేఖర్,మాజీ వార్డ్ సభ్యుడు రవి నాయక్,రాజు గౌడ్,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీను, శ్రీనివాస్ నాయక్,శంకర్ నాయక్,రవి నాయక్,చందర్ నాయక్,రవి నాయక్,నరేష్ నాయక్,యూత్ మోహన్, నరసింహ నాయక్, తండావాసులు,యూత్ సభ్యులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## చదువుల బాట పట్టండి సంత్ సేవాలాల్ మార్గంలో నడవండి వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్



284వ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గెలుపోటములతో సంబంధం లేకుండా 70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదని,మీ కోసం,మీ అభ్యున్నతి కోసం కష్టపడే ప్రభుత్వం వచ్చింది,మీ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని, కరెంటు,తాగునీరు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావలని,సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం నిర్ణయించిందని,సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు కోటి కాదు..మరో కోటి జత చేసి రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్లు విడుదల చేసిందని.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి.ఈ కార్యక్రమంలో కూన సత్యం గౌడ్,నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు,కృష్ణ గౌడ్,తిరుపతి,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,శశి,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందడుగు

కొత్తూరు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)

స్వయం ఉపాధితో జీవితంలో ముందడుగు వేయవచ్చని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు.



గురువారం ఆయన కొత్తూరు పెంజర్ల బైపాస్ వద్ద నూతన చికెన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను చికెన్ సెంటర్ యజమాని పాండు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మున్నూరు పద్మారావు, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె శ్రీకాంత్, అంబటి శ్రీకాంత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడికి భ్రష్టు పట్టించే రాజకీయాలు తగదు

- ఉద్యమ నాయకుడు పొన్నం పై పిచ్చిపిచ్చిగా వాగుతే సహించం
- టిపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్




**హుజురాబాద్,ఫిబ్రవరి15( ప్రజా జ్యోతి):** రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత చిల్లర మాటలు మాట్లాడుతూ చిల్లర ఆరోపణలు చేస్తూ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు.. హుజరాబాద్ పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటినుంచి అవాకులు చెవాకులు పేలుతూ ఎవరిని లెక్కచేయకుండా అజ్ఞానంతో మాట్లాడుతున్నారని అన్నారు.. నీ నోటి దూలే నిన్ను రాజకీయంగా పతనం చేస్తుందని,నీ మాటలు చేతలు రాజకీయాలను భ్రష్టు పట్టించే విధంగా ఉన్నాయని అన్నారు.. మిడి మిడి జ్ఞానంతో అజ్ఞానిలా మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేసే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు అని అన్నారు.. విద్యార్థి దశ నుండి ఉద్యమ నాయకుడిగా మొదలైన ప్రస్థానం నుండి వివిధ పదవులను అధిరోహించి ఆ పదవులకే వన్నె తెచ్చి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సొంత పార్టీ అని కూడా చూడకుండా తెలంగాణ ప్రజల అభీష్టమే శిరోదార్యం అని భావించి ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి పొన్నం ప్రభాకర్ యొక్క కాలి గోటికి కూడా సరిపోని ఉద్యమ ద్రోహి కౌశిక్ రెడ్డి అని అన్నారు..గెలిస్తే జైత్రయాత్రకు వస్తా ఓడితే నా శవయాత్రకు రండి అని భార్య చిన్న పిల్లలతో ప్రచారం చేయించి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యే గా గెలిచి సమర్థించుకుంటున్నవు అంటే నీకన్న దిగజారిన నాయకుడు ఇంకొకడు లేదు అని అన్నారు. ఇవ్వాళ కెసిఆర్ మెప్పుకోసం పిచ్చిపిచ్చిగా మాట్లాడితే చూస్తూ ఊరుకొం అని, హుజురాబాద్ ప్రజలు నీ ప్రవర్తనను చూసి ఇప్పుడు బాధపడుతున్నారు అని అన్నారు.. సింహంలా పోరాడి గెలిచాను అని హుజురాబాద్ ప్రజలతో చెప్పగలవా కౌశిక్ రెడ్డి లాంటి ఉద్యమ ద్రోహులతో ఉద్యమకారులను తిట్టించి కెసిఆర్ శునకానందం పొందుతున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో పోటీ చేసిన గెలిపించుకుంటారని, నీలాంటి షార్ట్ టెంపర్ సైకో నాయకులను ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతారు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని నీకు అయ్యో పాపం అని గెలిపించిన హుజురాబాద్ ప్రజల అభీష్టం మేరకు హుందాగా ప్రవర్తించాలని లేకపోతే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుబాసి బాబు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బత్తిని రవీందర్ గౌడ్, ముక్క రమేష్, జంగ అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

– యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్





**హుజూరాబాద్, ఫిబ్రవరి 15, ప్రజా జ్యోతి:-** మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యల చేస్తే ఊరుకునేలేదని హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్ హెచ్చరించారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే స్థాయి పాడి కౌశిక్ రెడ్డి కి లేదని అన్నారు. ఉద్యమ ద్రోహి అయిన నువ్వు ఉద్యమ నాయకులపై విమర్శలు చెయ్యడం సిగ్గు చేటని అన్నారు. భార్య, కూతురుతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి గెలిచిన నీకు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అర్హత లేదని అన్నారు. దమ్ముంటే రాజీనామా చేసి మీ భార్య బిడ్డల ను అడ్డం పెట్టుకోకుండా గెలిచి చూపించాలని డిమాండ్ చేశారు. మానుకోట ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన నీచపు చరిత్ర నీదని అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలను దోచుకున్న చరిత్ర నీది కాదని ఆయన ప్రశ్నించారు. చిల్లర మాటలు, చిల్లర రాజకీయాలు చేస్తే నాలుక కోస్తామని హెచ్చరించారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే నియోజకవర్గంలో తిరుగానిచ్చేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నానాజీ, కార్యదర్శి శంకర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, కార్యదర్శి సాయి, విష్ణువర్ధన్, రత్నాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు లావణ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్సర్, సీనియర్ నాయకులు కోలిపాక శంకర్, రమేష్, కిరణ్ రెడ్డి, ఐలయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాఘవేంద్ర, తిరుపతి, నాగరాజు, ఎండి చాంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 15:** జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువలను సందర్శించి సాగునీటి విడుదల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముందుగా జూలపల్లి మండలం కుమ్మరికుంట వద్ద గల డీ- 83 కాల్వ ఎస్కేప్, ధర్మారం మండలంలోని మల్లాపూర్ వద్ద డీ 83 కాల్వ, హుస్సేన్ మియా వాగు రోడ్డు క్రాసింగ్ , చొప్పదండిలోని రేవెల్ల కాకతీయ కెనాల్ 116.2 కిలో మీటర్ వద్ద డీ 83 ఆఫ్ టేక్ సందర్శించి సాగునీటి విడుదల వివరాలను ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతులకు సాగునీటి విడుదల అంశంలో అందించిన సమాచారం ప్రకారం కట్టుదిట్టంగా ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటి వృధా కాకుండా సమర్ధవంతంగా వినియోగిస్తూ ఆయకట్టుకు సాగునీరు అందించాలని, గతంలో మంచి ఫలితాలు అందించిన ఉత్తమమైన పద్ధతులను వినియోగించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, ఎస్ఈ నీటి పారుదల శాఖ సత్యరాజ్ చంద్ర, ఈఈ నీటి పారుదల శాఖ సుల్తానాబాద్ ప్రసాద్, ఈఈ నీటిపారుదల శాఖ పెద్దపల్లి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో మండప నిర్మాణానికి గ్రానైట్ అందజేత



**శంకరపట్నం జనవరి 15 (ప్రజాజ్యోతి)** మండలంలోని మొలంగూరు గ్రామం, కన్నాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో చారిత్రాత్మక కిల్లా పక్కన కాకతీయుల నాటి వీరభద్ర స్వామి పునర్నిర్మాణంలో నూతనంగా నిర్మాణం అవుతన్న ఆలయంలో మండప నిర్మాణానికి రూ.30,000లు విలువ గలిగిన చలువ రాయిని గ్రామానికి చెందిన నాంపల్లి రాజు ఆలయ చైర్మన్ పుల్లూరి వీరేశం ఆధ్వర్యంలో అందజేశానని తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి వీరభద్ర స్వామి ఆలయ పునర్నిర్మానానికి సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు సహాయం అందినందించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గంగాధర్, చైర్మన్ వీరేశం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 19న జిల్లా కలెక్టరేట్‌తో పాటు

# మంథని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

– మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -15:** ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ సంబంధించి మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అగ్రిటెక్ సౌత్ 2024 ఎగ్జిబిషన్‌కు ఆహ్వానం

– పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆదిరెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -15:** ఫిబ్రవరి 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రిటెక్ సౌత్ -2024 ఎగ్జిబిషన్, సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమాన్ని రైతులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య (సి.ఐ.ఐ.) ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నట్లు అగ్రిటెక్ సౌత్-2024 లో వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పాదన సంస్థలు, అగ్రి స్టార్టప్ ల గురించి చర్చలు జరుగుతాయని, సంస్థల సాంకేతిక అభివృద్ధి ప్రదర్శన ఎగ్జిబిషన్లో ఉంటుందని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికత లపై రెండు రోజులపాటు కాన్ఫరెన్స్ సెషన్స్ ఉంటాయని, అగ్రిటెక్ సౌత్ 2024 సందర్శించడానికి రైతులను సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకుని జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో రైతులు సందర్శించాలని, మరిన్ని వివరాల కోసం డానియల్ జార్జ్ సెల్ : 9849114758, ప్రణీత సెల్ 9849470365 లను సంప్రదించాలని ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# సమ్మె నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలి

– ఒక్కరోజు సమ్మెతో సంస్థకు 85 కోట్ల నష్టం
– కార్మికులకు 18 కోట్ల వేతనాల నష్టం
– విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఆటంకం కలగకుండా చూడాలి
– పీఏ జీఎంకే వెంకటేశ్వర్లు



**రామగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** నేడు కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఒక్క రోజు దేశవ్యాప్త టోకెన్ సమ్మె నేపథ్యంలో జీఎం కార్యాలయంలో గురువారం వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, రామగుండం-3 ఏరియా ఇంఛార్జి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా సెక్యూరిటీ విభాగం మరియు పోలీస్ సిబ్బంది వారి సహకారంతో విధులకు హాజరు అయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా సంబంధిత గని, విభాగాలకు సంబంధించిన సూపర్వైజర్లు మరియు వివిధ కార్మిక సంఘ నాయకులతో మాట్లాడి ఉద్యోగులకు సమ్మె వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి ఉద్యోగులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుండి లాభాల బోనస్, పి.ఎల్.ఆర్. బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు. అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఇంజినీర్ పీ.ఎలీషా, ఎస్వోటు.జీఎం జీ.రఘు పతి, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, డి.జీ.ఎం. ఐ ఈ డి కే.చంద్ర శేఖర్,సివిల్ డి.జీ.ఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్,ఎం. నాగరాజు లతో పాటు వివిధ గనుల అధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ కాంగ్రెస్ నేతల నివాళి



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ పట్టణంలోని బంజారాహిల్స్ లో గల బంజారా భవన్ లో 285వ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గిరిజన ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్రనాయక్, షబ్బీ అలీ, మాజీ హెూంశాఖ మంత్రి జానా రెడ్డి, ఎమ్మెల్సీ రాములు నాయక్, నుసవత్ భాస్కర్ పాల్గొని, సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాలర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సేవాలాల్ జయంతి కోసం రావడం లంబాడ గిరిజనులకు ఇచ్చిన గౌరవంగా ఫిబ్రవరి 15న ఆప్షన్ హాలిడే ప్రకటించినందుకు లంబాడ, బంజారాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపా

# చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మితే సహించను

- బల్మూరి పేరుతో వసూళ్లకు తెర
- ఎమ్మెల్సీ మా వాడే..అని బెదిరింపులు
- విషయం తెలిసి స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**జమ్మికుంట, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ నాకు సన్నిహితులు ఆత్మీయులు అని నూతన ఎమ్మెల్సీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఇతర నాయకులు తన పేరు చెప్పి చిల్లర పనులు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, ఎవరైనా తన పేరు చెప్పి పార్టీ సంక్షేమం కోసమని లేక మరి ఏదైనా కార్యక్రమం ఉన్నదని వస్తు రూపేనా డబ్బు రూపేనా ఇవ్వాలని అడిగితే ప్రజలు ఇవ్వకూడదని అన్నారు.. ఇటీవల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గం లో కొంతమంది తన పేరు చెప్పి ఎమ్మెల్సీ పంపించారని ఎమ్మెల్సీ మావాడేనని వివిధ రకాల కార్యక్రమాలు చేసినట్లు నా దృష్టికి వచ్చిందని అవి నిరూపణ అయితే మాత్రం కచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని దయచేసి కాంగ్రెస్ కార్యకర్తలు నా అభిమానులు ఎవరు కూడా ఇలాంటి పనులు చేయరని అనుకుంటున్నని, ఎవరైనా అలా చేస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు తెలిపారు. తాను గత మూడు సంవత్సరాలగా హుజురాబాద్ నియోజకవర్గం సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా ప్రజా సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉన్నానని ఇప్పటివరకు ఎవరి దగ్గర ఎలాంటి మచ్చ లేకుండా ప్రజల ఆశీస్సులతో ఇంత వాడిని అయ్యానని తన పేరును చెడగొట్టే పరిస్థితి ఎవరు తీసుకురావద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు. వీలైతే ప్రజలకు సహాయం చేద్దాం తప్ప వారికి నష్టం చేసే పనులు ఎవరు చేయకూడదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఖో-ఖో క్రీడలో నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

– జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్

**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి-15:** ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ గ్రామంలో ఖేలో ఇండియా సెంటర్ ( ఖో-ఖో గేమ్) మంజూరు అయిందని, దీనిని తెలంగాణ క్రీడా ప్రాంగణం సుల్తానాబాద్ (మినీ స్టేడియం) గ్రౌండ్ లో గెల్లు మధుకర్ యాదవ్ అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారుని ఆధ్వర్యం లో శిక్షణా శిభిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఖో-ఖో క్రీడలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన బాల, బాలికలు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో గెల్లు మధుకర్ యాదవ్ సెల్ నెంబర్ 7995078488 ను సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 19న మంథని తహసిల్దార్

# కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

పాల్గొననున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**మంథని, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** ఫిబ్రవరి 19న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు మంథని తహసిల్దార్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని డివిజన్ సంబంధించి మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో, మంథని డివిజన్ కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో, మంథని డివిజన్ అధికారులు డివిజన్ కేంద్రంలోని మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## భారత్ బంద్‌కు సమతా

# సైనిక దళ్ సంపూర్ణ మద్దతు



**జ్యోతినగర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 15 :**కేంద్ర ప్రభుత్వం రైతులకు, రైతు కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొని వచ్చి దేశంలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని, ప్రజలు, రైతులు కార్మికులు సంఘటితంగా పోరాడి రైతు చట్టాల్ని కాపాడుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న చేపట్టిన భారత్ బంద్ కు తెలంగాణ సమతా సైనిక దళ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడులు రాక , రైతులు అప్పుల పాలై, కుటుంబాలను పోషించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16 న జరిగే భారత్ బంద్ కు కార్మికులు, రైతులు, వ్యాపారస్తులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

## వాణి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు

– పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం






**వేములవాడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్లు బద్దం అనంత రెడ్డి, పిల్లి మహేష్ లు మాట్లాడుతూ విద్య జ్ఞానానికి ఆది దేవత అయిన సరస్వతీ దేవి పుట్టినరోజును వసంత పంచముఖ నిర్వహించుకుంటామని పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. సరస్వతీ మాత దీవెనలతో పిల్లలు చదువులో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాము, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.సరస్వతీ మాత దీవెనలతో పిల్లలు చదువులో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాము, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి15 (ప్రజా జ్యోతి): వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గిడ్డంగి (ఈవీఎం) యంత్రాల మొదటి దశ పరిశీలన (ఎఫ్ఎల్ సి) పూర్తి అయిన అనంతరం నిర్వహిస్తున్న మాక్ పోలింగ్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు. ఎన్నికల





సంఘం ఆదేశాల మేరకు (ఈవీఎం)ల మొదటి దశ పరిశీలన ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12 మంది ఈసీఎల్ కు చెందిన సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో సుమారు 80 సిబ్బందితో బుధవారం ఎఫ్ఎల్ సీ ప్రక్రియ ముగిసింది. ఎఫ్ఎల్సీ నిర్వహిస్తున్న సాంకేతిక నిపుణులతో ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియ, మాక్ పోలింగ్ పై వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి మొదలైన ఈ ప్రక్రియ ఎన్నికల నిబంధనలను ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి దశ పరిశీలన పూర్తయిందని తెలిపారు. గురువారం నిర్వహించిన మాక్ పోల్ ఓటింగ్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పరిశీలనలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ స్థాయిలో ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు

- విద్యార్థులు తప్పనిసరి హాజరు కావాలి
- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): ఇంటర్ స్థాయిలో విద్యార్థులు ఇంగ్లీష్ బాష లో పట్టు సాధించేందుకు అనుగుణంగా ఈ సంవత్సరం తెలంగాణ ఇంటర్ బోర్డు తీసుకున్న చర్యలలో భాగంగా నేడు అనగా ఈనెల 16న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష 20 మార్కులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఉదయం పూట ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం పూట ఒంటి గంట నుండి 5 గంటల వరకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బ్యాచ్ కు 50 మంది చొప్పున ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బ్యాచ్ ల వివరాలు ప్రిన్సిపాళ్ళు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 17 న ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఇంతకు ముందు పరీక్ష వ్రాయని విద్యార్థులకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రెగ్యులర్ విద్యార్థులకు ఎథిక్స్ పరీక్ష నిర్వహించడం జరుగదని అన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు,పర్యావరణ విద్య పరీక్ష ఈనెల 19 వ తేదీన రెగ్యులర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 1 వరకు నిర్వహిస్తామని అన్నారు. ఈ పరీక్షలు హాజరు కాని విద్యార్థులను ఫెయిల్ అయినట్లు గా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలు వారు చదువుతున్న కళాశాలలోనే హాజరు కావాలని అన్నారు. హాల్ టికెట్స్ కోసం విద్యార్థులు వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాల్స్ ను సంప్రదించాలని అన్నారు.



## నేడు కాంగ్రెస్‌లోకి పట్నం సునీతారెడ్డి..!

- గాంధీ భవన్ లో దీపాదాస్ మున్షి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు పట్నం రినీష్ రెడ్డితో కలిసి చేరనున్న జడ్పి చైర్ పర్సన్
- ఉమ్మడి జిల్లా నుంచి భారీగా కాంగ్రెస్ లో చేరనున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం పునఃనిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి తన కుమారుడు పట్నం రినీష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గాంధీభవన్ లో శుక్రవారం(16 ఫిబ్రవరి 2024) మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నారు. పట్నం ఫ్యామిలీ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సునితమ్మతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లానుంచి భారీగా అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సునితమ్మతో పాటు కాంగ్రెస్ గూటికి చేరడానికి సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం 10:00 గంటల వరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ఆమె నివాసానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇంటి నుంచి గాంధీ భవన్ కు కార్యకర్తలు తో భారీ ర్యాలీగా బయలు దేరి కాంగ్రెసులో చేరుతున్నట్లు ప్రకటించారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం పై ప్రజల్లో అవగాహన కలిగించాలి

- చేతివృత్తుల వారికి రూ.3 లక్షల రుణ సదుపాయం
- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి): సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తూ, వారిని ఆర్థికంగా





బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్ సూచించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పీ.ఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను అయన వివరిస్తూ, అర్హులైన విశ్వకర్మలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు మీసేవ కేంద్రాలు లేదా గ్రామపంచాయతీ కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలతో పాటు రేషన్ కార్డు వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. కమ్మరులు, స్వర్ణకారులు, వడ్రంగులు, శిల్పులు, స్వర్ణకారులు, చెప్పులు కుట్టేవారు, బుట్టలు, చాపలు, చీపుర్లు తయారు చేసేవారు, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు, పూలదండలు తయారు చేసేవారు, చర్మకారులు, రజకులు, ఆయుధాలు తయారు చేసేవారు, చేతి వృత్తుల హస్త కళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చుకోవాలనుకునే చేతివృత్తిదారులు, హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఏ కులానికి సంబంధించిన వారైనా సరే, ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. పీ.ఎం విశ్వకర్మ యోజన కింద దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 7 రోజుల నుండి 15 రోజుల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని వివరించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ధ్రువీకరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. లబ్ధిదారులకు రుణ సహాయం కింద రెండు విడతలుగా మొత్తం మూడు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, మొదటి విడత కింద లక్ష రూపాయలు, రెండవ విడత కింద రెండు లక్షల రూపాయలను అందించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు రాయితీ వడ్డీ రేటు కేవలం ఐదు శాతంపై రుణ సదుపాయం పొందవచ్చని అయన సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని సి.ఎస్.సి కేంద్రాల ఆపరేటర్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులను కోరారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. అయితే, గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు తీసున్న వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి,కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. ఈ అవగాహన సదస్సులో ఎం.ఎస్.ఎం.ఈ అసిస్టెంట్ డైరెక్టర్ సుధీర్ కుమార్, ఎస్ బి ఐ రిజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ (క్రెడిట్) వికాస్ సాహూ, ఎల్ డి ఎం రాంబాబు, మెప్మా పిడి రవికుమార్, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ సహాయ అధికారి భీమ్ రాజు, సి.ఎస్.సి ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 15 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొత్తపల్లి తండా వాసులు డిజె సౌండ్ తో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ బాల్ చందర్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కమిటీ వారు మాట్లాడుతూ.. నేడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి అతను 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో జన్మించాడు.సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవము.అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు.ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని,కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారు.సంత్ సేవాలాల్ మహరాజ్‌గారు,అహింస పాపమని,మత్తు,ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు.బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది.ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు.సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి



పురోగమిస్తుంది.ఆ మహనీయుడి జయంతి సందర్భంగా గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని నాయక్, రవి నాయక్, కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ బాల్ చందర్, ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తిరుగు లేని నాయకుడు మోడీ

మోడీ ఆకలి తీర్చే నాయకుడు

బిజెపి రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్

టిఆర్ఎస్ వీడి బిజెపి తీర్థం పుచ్చుకున్న ఎంపీపీ దంపతులు

చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి): దేశంలోనే తిరిగులేని నాయకుడిగా,పేద ప్రజల ఆకలి తీర్చే నాయకుడు మోడీ అని బిజెపి నాయకుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో




గురువారం బిఆర్ఎస్ పార్టీ ఎంపిపి విజయలక్ష్మి రమణ రెడ్డి తన అనుచరులతో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.కెజీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభకి తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అతిధులుగా పాల్గొన్ని ఎంపిపి విజయలక్ష్మి రమణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల్ అధ్యక్షులు మాణిక్యరెడ్డి, మాజీ ఎంపిపి విజయభాస్కర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, రాజిరెడ్డి, జంగయ్య వారితో పాటు దాదాపు 500 మందికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలోనే తిరుగులేని నాయకుడిగా మోడీ ఎదుగుతున్నారు అన్నారు.కరోనా వచ్చి దేశ ప్రజలు ఆకలితో అలిమిపోతుంటే చూడలేక పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఉచిత బియ్యం ఇస్తున్నారు అన్నారు.నాయకుడు అంటే విధి లైట్లు వేయడం, రోడ్లు వేయడం కాదు ఆకలితో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చిన వాడే నాయకుడు అన్నారు.గుజరాత్ మోడల్ గానే దేశాన్ని పరిపాలిస్తున్నాడన్నారు. మూడోసారిగా కూడా దేశ ప్రజలు అధిక మెజార్టీ ఇచ్చి మోడీని గెలిపిస్తారన్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా ప్రధాని మోడీకి ప్రజల మద్దతు లభిస్తోందని అన్నారు. తాను చేవెళ్ల ప్రజల కోసమే పనిచేస్తున్నానని.. ఇక్కడే ఉంటానని చెప్పారు. ప్రధాని మోడీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 లకు పైచిలుకు స్థానాల్లో బీజేపీ ఈ సారి జెండా పాతబోతోందని తెలిపారు. ఎంపిపి విజయలక్ష్మి రమణరెడ్డి మాట్లాడుతూ... ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ అగ్రగామిగా ఎదిగిందని విజయ లక్ష్మి రమణారెడ్డి అన్నారు. భాజపా చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. 20 శాతం ఉన్న ఓట్ల కోసం 80% ఉన్న హిందువులను కాంగ్రెస్ పార్టీ వదులుకుంటాందని విమర్శించారు. బిజెపి ఎక్కడ మైనార్టీలకు వ్యతిరేకం కాకపోయినప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ బాయ్ కాట్ అనే నినాదంతో రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రచారం చేసి బిజెపిని గెలిపించాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే కె. ఎస్ రత్నం, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పాండు రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిరణ్, సురేష్, నరేందర్ రెడ్డి, అనంత రెడ్డి, కృష్ణ గౌడ్ మధుసూదన్ రెడ్డి, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలి

చేవెళ్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బీమ్ భరత్

చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో పోచమ్మ గుడి మూడవ వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ పూజలకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీం భరత్ తెలంగాణ పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా...భీమ్ భరత్ మాట్లాడుతూ గ్రామదేవతలు గ్రామాన్ని రక్షిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లొంక శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొత్త కాపు నరసింహారెడ్డి,మాజీ వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ యాదయ్య కుటుంబానికి 15 లక్షల ఆర్థిక సహాయం

సిపి అవినాష్ మహంతి చేతులమీదుగా అందజేత

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి): సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్ చేతుల విరీదుగా కుటుంబ సభ్యులకు ప్లాట్ డాక్యుమెంట్ అందజేత పర్మగల్ల యాదయ్య 2007లో (ఏఆర్) కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి సైబరాబాద్ లో విధులు నిర్వర్తించారు. అనంతరం 2011లో (సివిల్) కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించారు.ఈ క్రమంలో మాదాపూర్ పోలీస్ స్టేషన్లో సివిల్



కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న యాదయ్య 08.08.2023 రోజున అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. యాదయ్యకు భార్య పూజ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.కాగా హఠాన్మరణం చెందిన తోటి సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, 2011 బ్యాచ్ కు చెందిన సిబ్బంది అనుకున్నదే తడవుగా సైబరాబాద్, రాచకొండ, కరీంనగర్ బ్యాచ్ మేట్లు అంతా కలిసి రూ.15 లక్షల విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు.వారు సేకరించిన డబ్బుతో శంషాబాద్ దగ్గరలోని పెద్ద షాపూర్ లో యాదయ్య పిల్లల పేరు మీద 200 గజాల ప్లాట్ కొనడం జరిగింది.ఈ ప్లాట్ కు సంబంధించిన డాక్యుమెంట్ ను గురువారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి,ఐపీఎస్, చేతుల విరీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్, మాదాపూర్ ఇన్ స్పెక్టర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్..!!

~~ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు~~
~~మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్~~

నందిగామ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి): బంజారాల ఆరాధ్య దైవం ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరీక్షకుడు బంజారా జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంశ్రీ సేవలాల్ మహారాజ్.





రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని చాకలిదానిగుట్ట, తాటిగడ్డ తండాలో గురువారం సేవలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హింస పాపమని మత్తు ధూమపానం శాపమని హితువు పతికి బంజారాలకు కాకుండా యావత్తు ఇతర జాతికి ఆదర్శమయాడని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ నాయక్ , సోమ్లా నాయక్, గణేష్ నాయక్, బిక్షా నాయక్, శ్రీను నాయక్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967